సూర్య
18 వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 6 మే 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 193
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, వైశాఖ శుద్ధ నవమి మ.12.03, మఖ సా.6.59 వరకు, వర్జ్యం ఉ.6.33 నుంచి 8.12 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.08 నుంచి 8.58 వరకు తిరిగి రా.10.48 నుంచి 11.33 వరకు

# మా అండ మీకుంది

● భారత ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్ ● పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన రష్యా అధ్యక్షుడు ● భారత్-పాక్ సరిహద్దులలో ఉద్రిక్తతలపై ఆందోళన ● ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం

భారత్-పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ కాల్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తిమద్దతు ఉంటుందని ప్రకటించారు.



6 లో

# లాభాల్లో ముగిసిన మార్కెట్లు

● భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదరొచ్చనే అంచనాలు ● 294 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 114 పాయింట్లు పెరిగిన నిఫ్టీ ● 6 శాతానికి పైగా లాభపడ్డ అదానీ పోర్ట్స్



5 లో

## తెలంగాణ అభివృద్ధికి

# కేంద్రం కట్టుబడి ఉంది

● పీఎం సడక్ యోజన కింద దేశ వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం ● రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారు ● వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయి ● ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉంది ● భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది ● మేడారం, భద్రాచలం, బాసరకు జాతీయ రహదారులతో అనుసంధానం

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృావిద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు.



2 లో

# పాక్‌కి అప్పు ఇవ్వొద్దు



6 లో

● పాక్‌పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్ ● అప్పులు చేసి ఉగ్రవాద సంస్థలను పోషిస్తోంది ● ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ గ్రే లిస్టులో మళ్లీ పాక్‌ను చేర్చాలి ● ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్‌కు భారత ఆర్థిక శాఖ లేఖ ● వెల్లడించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

ఏహల్గాం ఉగ్రదాది తర్వాత పాకిస్తాన్పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్ చేస్తోంది భారత్. ఇప్పటికే ఐఎంఎఫ్ తలుపు తట్టిన ప్రధాని మోదీ సర్కార్ తాజాగా, ఇటలీలో ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ ను సంప్రదించింది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## నేడే రైతులకు

# పరిహారం

● అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం ● పిడుగుపడి మృతి చెందిన వారికీ సాయం ● విపత్తుల సమయంలో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలి ● జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

వివరాలు-2లో



అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు మంగళవారం సాయంత్రంలోగా పరిహారం అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పంటనష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా పిడుగుపాటుకు గురై చనిపోయిన 8 మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు.

# సమ్మె చేయొద్దు

● ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది ● సమస్యలను ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చు ● మంత్రి పొన్నం ప్రభాకర్

వివరాలు-3లో

# పంట నష్టం వివరాలను ఇవ్వండి

● కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు ● తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలని మిల్లర్లకు సూచనలు ● మీడియాతో మంత్రి సారథి

2 లో

# అప్పులు పుట్టట్లే

● స్వీయ నియంత్రణే దీనికి పరిష్కారం ● బాధ్యతగా వ్యవహరించండి ● ఉద్యోగ సంఘాల నాయకుల్లారా... రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబ పరువును బజారున పడేయొద్దు ● జీ అవార్డ్స్-2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

గత ప్రభుత్వ నిర్వహాకం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పు పట్టడం లేదని, ఆదుకోవాల్సిన కేంద్రం సహాయం అందించడం లేదని, బ్యాంకర్లు కూడా మొహం చాటేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేధన వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా.. రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబ పరువును బజారున పడేయొద్దు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది.. నన్ను కోసినా వచ్చిన ఆదాయానికి మించి నేను ఏం చేయలేను అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక విధ్వంసం చేసిన వ్యక్తి ఇపుడు ఫామ్ హౌస్ లో హాయిగా పడుకున్నారు. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా ఇప్పుడు కావాల్సింది సమరం కాదు సమయస్ఫూర్తి, సంయమనం పాటించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.



3 లో

## అంతా ఇంతే!




మన చేతుల్లో ఏముంది
అంతా సారు చేతుల్లోనే కదా

విద్యుత్ కొనుగోళ్లపై జగన్‌ది

# అసత్య ప్రచారం



2 లో

● ప్రజా అవసరాల మేరకే విద్యుత్ ఒప్పందాలు ● పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులతో రాష్ట్రాభివృద్ధి ● యాక్సిస్ తో యువతకు ఉద్యోగ అవకాశాలు, ఖజానాకు పన్నుల లబ్ధి ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

## రాష్ట్ర గవర్నర్‌తో

# బీసీ సంఘాల భేటీ

● బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపిన బీసీ సంఘాల నేతలు ● దేశవ్యాప్తంగా కులగణన చేస్తామన్న ప్రధానికి ధన్యవాదాలు తెలిపిన బీసీ సంఘాల నేతలు ● గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన అనంతరం మీడియాతో జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



3 లో

# ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణరంగాల్లో అవకాశాలు



2 లో

● రాష్ట్రంలోని 20 కేంద్రాల్లో అత్యాధునిక పరికరాలతో కూడిన శిక్షణా కేంద్రాల ఏర్పాటు ● రూ.15 కోట్ల అంచనాతో మంగళగిరిలో ష్నైడర్ ఎలక్ట్రిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు అంగీకారం ● అనంతపురంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్న ష్నైడర్ ఎలక్ట్రిక్ ● మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ష్నైడర్‌తో ఏపీఎస్ఎస్‌డీసీ అవగాహన ఒప్పందం

# ఏపీకి రెడ్ ఎలర్ట్



2 లో

● రెండు రోజులు వర్షాలు పడే అవకాశాలు ● గంటకు 85 కి.మీ వేగంతో ఈదురుగాలులు ● పిడుగులు పడే అవకాశాలు

అకాల వర్షాలు ఆంధ్రప్రదేశ్‌ను వణికిస్తున్నాయి. కుండపోత వానలతో పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో వర్షం పడే అవకాశముందని ప్రకటించింది. పలు జిల్లాల్లో పిడుగులు పడే అవకాశముందని.. అలాగే గంటకు 85 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది.



## పోలవరం పనులను పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తున్నారని మాజీ మంత్రి పీతల సుజాత పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పీతల సుజాత మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు దేశానికే ఒక ఆదర్శమైన ప్రాజెక్టు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పోలవరం ప్రాజెక్టు ఒక కలగానే మిగిలిపోతూ వస్తోంది. సీఎం చంద్రబాబు ఒక సంకల్ప బలంతో పోలవరం ప్రాజెక్టు పనులను వేగంతంగా ముందుకు తీసుకెళ్లున్నారు. త్వరగా ఈ ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేయాలన్నదే చంద్రబాబు ఆకాంక్ష. పోలవరం ద్వారా వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నీరు చివరి ఆయకట్టు వరకు చేరాలన్నదే ఆయన ఆశయం. పోలవరం రాష్ట్రాన్ని కరవు నుండి కాపాడే ఒక సంజీవని వంటిది. చిత్తశుద్ధి గల నాయకుడితోనే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సాధ్యమవుతుంది. ఆ చిత్తశుద్ధి గల నాయకుడే చంద్రబాబు. గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పట్ల చాలా నిర్లక్ష్యం వహించింది. వైసీపీ హయాంలో పోలవరం నిర్మాణానికి కేటాయించిన నిధుల్ని దారి మళ్లించారు. రివర్స్ టెండరింగ్ ద్వారా రూ.25 వేల కోట్ల వ్యయ భారాన్ని మోపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడంతో నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. జగన్ నిర్లక్ష్యం వల్లనే డయాఫ్రంవాల్ కొట్టుకుపోయింది. చంద్రబాబు అధికారంలోకి రాగానే నూతన డయాఫ్రం వాల్ పనులు రూ.990 కోట్లతో చేపట్టారు. వైసీపీ నిర్లక్ష్యం కారణంగా గత ఐదేళ్ల కాలంలో రూ.45 వేల కోట్ల పంటల్ని రైతులు నష్టపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పోలవరం నిర్మాణ పనులు అత్యంత నాణ్యతతో చేయిస్తోంది. చంద్రబాబు రాత్రింబవళ్లు పోలవరం పనులపై సమీక్షలు చేస్తున్నారు. పనులు జడ్ స్పీడ్ తో పరుగులు పెట్టిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 11 నెలల్లోనే కేంద్రం రూ.12,157 కోట్లు ఇచ్చేలా చంద్రబాబు ఒప్పించారు.

# నేడే రైతులకు పరిహారం

- అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం
- పిడుగుపడి మృతి చెందిన వారికీ సాయం
- రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలి...కొనడంలేదనే మాట రాకూడదు
- విపత్తుల సమయంలో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలి
- జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్...మరో రెండు రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని సూచన
- 2,224 హెక్టార్లలో వరి, 138 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం
- ప్రాథమిక నివేదిక అందించిన అధికారులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు మంగళవారం సాయంత్రంలోగా పరిహారం అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పంటనష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా పిడుగుపాటుకు గురై చనిపోయిన 8 మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు. గత రెండు రోజుల పాటు రాష్ట్రంలో కురిసిన వర్షాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో వ్యవసాయ, విపత్తుల నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో జరిగిన పంట, ప్రాణ నష్టం గురించి అడిగి సీఎం వివరాలు తెలుసుకున్నారు. జిల్లాల్లో అకాల వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను గురించి సీఎంకు కలెక్టర్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ....రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఇంకా వర్ష సూచన ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తుల సమయాల్లో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. పిడుగుల పడే సమయాల్లో ప్రజల సెల్ ఫోన్‌లకు సందేశం వెళ్లని సమయంలో దగ్గరగా ఉన్నట్లైతే నేరుగా వెళ్లి అప్రమత్తం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా సచివాలయాల్లోని సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. పిడుగులు పడి చనిపోయిన పశువులకు కూడా నిబంధనల మేరకు పరిహారం వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లాల్లో పరిస్థితులను బట్టి కిందిస్థాయి అధికారులతో కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

**2,224 హెక్టార్లలో వరిపంట నష్టం**

అకాల వర్షాలతో రాష్ట్రంలో 2,224 హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ మేరకు ప్రాథమిక అంచనాల నివేదికను సీఎంకు అందజేశారు. ప్రధానంగా పశ్చిమ గోదావరి, నంద్యాల, కాకినాడ, సత్యసాయి జిల్లాల్లో ఈ పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. అత్యధికంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 మండలాల్లో 1,033 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని వివరించారు. నంద్యాల జిల్లాలో 641 హెక్టార్లలో, కాకినాడ జిల్లాలో 530 హెక్టార్లలో, సత్యసాయి జిల్లాలో 20 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని అధికారులు వివరించారు.

**138 హెక్టార్లలలో ఉద్యాన పంటలకు నష్టం**

అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న హార్టికల్చర్ పంటల వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. అరటి, బొప్పాయి, మామిడి, తదితర ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ఎక్కువగా అరటి, మామిడి పంటలకు నష్ట వాటిల్లింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 138 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. కృష్ణా, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్, తిరుపతి, నంద్యాల, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉద్యానవన పంటలకు నష్టం కలిగిందని అధికారులు వివరించారు.

**ధాన్యం కొనలేదనే మాట రాకూడదు**

రబీలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని పౌరసరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శి సౌరబ్ గౌర్ సీఎంకు వివరించారు. ఇప్పటికే 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. వర్షాలకు రంగు మారిన ధాన్యం కూడా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ....రైతుల వద్దనున్న ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రావాల్సిన పంటకంటే అదనంగా వస్తే అవసరమైతే కేంద్రంతో మాట్లాడి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ ఒక్క రైతు నుంచి కూడా తమవద్ద ధాన్యం కొనలేదనే మాట ఉత్పన్నం కాకూడదని అన్నారు.

**అధికారులు మాణవీయ కోణంతో పనిచేయాలి**

విపత్తుల సమయంలో ప్రభుత్వ అధికారులు యంత్రాంగం మాణవీయ కోణంలో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడు కేవలం సహాయక చర్యలు చేపట్టడమే కాకుండా ఎలాంటి నష్టం వాటిల్లకండా ముందుస్తుగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలన్నారు. గతంలో హుద్ హుద్ తుఫాను సమయంలో ప్రాణనష్టం కలగకుండా సమర్థవంతంగా పనిచేసిన తీరును ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విపత్తుల సమయంలో ఇలాంటి ముందస్తు సన్నద్ధత ఎంతో అవసరమన్నారు.

రాబోయే రోజుల్లో కూడా ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం నుంచి విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ఎప్పటికప్పుడు వాతావరణం గురించి ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తుంటామన్నారు. జిల్లా కలెక్టర్లందరూ దీనికనుగుణంగా ఆయా జిల్లాల్లో ఎట్టి పరిస్థితుల్లో మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద మంచి యంత్రాంగం, సాంకేతిక ఉందన్నారు. వీటిని సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. సాంకేతికత కూడా వెళ్లలేని ప్రాంతాల్లో మానవ సాయంతో ప్రమాదాలు నివారించి మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. యంత్రాంగం ఎంత అప్రమత్తంగా ఉంటే నష్ట నివారణ అంత సమర్థవంతంగా చేయగలమని చెప్పారు. ప్రతి మండలంలోని అధికారులతో కలెక్టర్లు టెలీకాన్ఫరెన్సులు పెట్టుకుని అక్కడ సన్నద్ధత చర్యలను పర్యవేక్షించాలన్నారు.

# విద్యుత్ కొనుగోళ్లపై జగన్‌ది అసత్య ప్రచారం

- ప్రజా అవసరాల మేరకే విద్యుత్ ఒప్పందాలు
- పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులతో రాష్ట్రాభివృద్ధి
- యాక్సిస్‌తో యువతకు ఉద్యోగ అవకాశాలు, ఖజానాకు పన్నుల లబ్ధి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి: విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలపై రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ హయాంలో యూనిట్ విద్యుత్ ను కేవలం రూ.2.49 కు మాత్రమే కొనుగోలు చేశామని జగన్ అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో యూనిట్ విద్యుత్ ను దాదాపు రూ.5 కంటే ఎక్కువ ఖర్చు చేసి కొనుగోలు చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. యాక్సిస్ కంపెనీతో కూటమి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంపై వైసీపీ నాయకులు సత్య దూరమైన మాటలు చెప్తున్నారని మంత్రి వివరించారు. యాక్సిస్ తో చేసుకున్న ఒప్పందం వందకు వంద శాతం సక్రమమే అని పేర్కొన్నారు. యాక్సిస్ రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ప్రభుత్వానికి పన్నుల రూపేణా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. స్వలాభం కోసం జగన్ చేసుకున్న విద్యుత్ ఒప్పందాలకు, ప్రజా అవసరాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చేసుకునే ఒప్పందాలకు చాలా తేడా ఉందని మంత్రి స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసగించే ప్రయత్నం జగన్ మోహన్ రెడ్డి ఇకనైనా మానుకోవాలని మంత్రి గొట్టిపాటి హితవు పలికారు.

అవినీతిలో మునిగితేలిన జగన్కు.. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసే మంచి కూడా వక్రంగానే కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. సెకీ కేవలం సోలార్ ఎనర్జీ మాత్రమేనని తెలిపిన మంత్రి గొట్టిపాటి.., యాక్సిస్ కంపెనీ సోలార్, విండ్ తో పాటు బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులను కూడా నిర్వహిస్తుందని, దీని ద్వారా ప్రజావసరాలు, విద్యుత్ వినియోగం మేరకు అవసరమైన మేరకు మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రానికి అన్ని విధాలా లబ్ధి కలిగే యాక్సిస్ విద్యుత్ ఒప్పందాలపై జగన్ మోహన్ రెడ్డి ఇకనైనా విష ప్రచారాలు ఆపాలన్నారు.

వైసీపీ ప్రభుత్వ అనైతిక విద్యుత్ ఒప్పందాలతో... అత్యధిక విద్యుత్ వినియోగం (పీక్ అవర్స్) జరిగే సమయంలో ప్రస్తుతం యూనిట్ కు రూ.8 నుంచి 10 వరకు వెచ్చించి విద్యుత్ కొనుగోలు చేయాల్సి వస్తుందని తెలిపారు. ఇటువంటి సమస్యలను అధిగమించేందుకు... సోలార్, విండ్, బ్యాటరీ స్టోరేజీ తో చేస్తున్న తొలి ప్రాజెక్టును త్వరలోనే ఆంధ్రప్రదేశ్ లో అందుబాటులోకి తీసుకు రానున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు.

# ఏపీకి రెడ్ ఎలర్ట్

- రెండు రోజులు వర్షాలు పడే అవకాశాలు
- గంటకు 85 కి.మీ వేగంతో ఈదురుగాలులు
- పిడుగులు పడే అవకాశాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అకాల వర్షాలు ఆంధ్రప్రదేశ్‌ను వణికిస్తున్నాయి. కుండపోత వానలతో పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో వర్షం పడే అవకాశముందని ప్రకటించింది. పలు జిల్లాల్లో పిడుగులు పడే అవకాశముందని.. అలాగే గంటకు 85 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. నిన్నటి వరకు మండుటెండలతో అల్లాడిన ప్రజలు వాతావరణంలో వచ్చిన మార్పులతో మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారులు ప్రకటించడంతో జనాలు సేద తీర్చుకున్నారు. కానీ ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం మరిన్ని కష్టాలు తెచ్చిపెట్టింది.

**మరో 2 రోజులు ఇదే పరిస్థితి**

రాష్ట్రంలో మరో రెండు రోజులు భిన్న వాతావరణం ఉంటుందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కొన్ని చోట్ల 41-42 డిగ్రీల ఉష్ణోగ్రతలు, మరికొన్ని చోట్ల ఈదురు గాలులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. సోమ, మంగళవారాల్లో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖపట్నం, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులు, బలమైన గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అనకాపల్లి, ఉభయగోదావరి, కృష్ణా, నెల్లూరు, కర్నూలు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని పేర్కొంది. ఆదివారం నంద్యాల జిల్లా గోనవరంలో 42.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

**మంత్రుల సమీక్ష :** అకాల వర్షాలపై హోం మంత్రి అనిత విపత్తు నిర్వహణ సంస్థ అధికారులతో మాట్లాడి, ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేయించారు. పంట నష్టం జరగకుండా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖ అధికారులను అప్రమత్తం చేశారు. కాగా ఆదివారం ఏపీ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి. ఈదురు గాలులు కూడా తోడు కావడంతో భారీ హోర్డింగ్‌లు పడిపోయాయి. పెద్ద పెద్ద వృక్షాలు సయితం నేలకొరిగాయి. లోతట్టు ప్రాంతాలతో పాటు ప్రధాన రహదారులపై మోకాలు లోతు నీరు చేరి జనజీవనం స్తంభించింది. ఆదివారం ఆహ్లాదంగా గడువుతామనుకున్న ప్రజలను గుమ్మందాటి అడుగు బయటపెట్టనీయకుండా వరుణుడు, వాయువు ఒకటై బంధించేశారు. మధ్యాహ్నం తర్వాత కొన్ని చోట్ల వర్షం కాస్త తెరువు ఇవ్వగా మరికొన్ని చోట్ల మాత్రం రాత్ర వరకు పడుతూనే ఉంది. కృష్ణా జిల్లా, విజయవాడలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులత కూడిన భారీ వర్షం కురిసింది. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో గాలివాన



హోరెత్తించింది. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఆయా ప్రాంతాల్లో గంటల కొద్దీ వాన దంచికొట్టింది. పిడుగులు పడి ఆరుగురు, చెట్టు కూలి ఓ బాలుడు, విద్యుదాఘాతంతో మరొకరు మరణించారు. పెనుగాలులు, భారీ వర్షానికి వేలాది ఎకరాల్లో మామిడి, వరి, బొప్పాయి, మొక్కజొన్న, అరటి పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా మామిడి, వరి రైతులకు భారీ నష్టం వాటిల్లింది. ఈదురుగాలులకు చాలా చోట్ల భారీ వృక్షాలు, చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షపు నీరు భారీగా రోడ్లపై నిలవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

## విషాదాన్ని మిగిల్చిన గాలివాన

- ఏడుగురు మృతి
- 50 వేలకుపైగా ఎకరాల్లో పంట నష్టం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో అనూహ్యంగా వచ్చిన గాలివాన తీరని విషాదాన్ని మిగుల్చింది. ఆదివారం ఉదయం మొదలై రాత్ర వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బీభత్సం సృష్టించింది. ఈదురుగాలులకు భారీ వర్షం తోడయ్యి వ్యవసాయ, ఉద్యాన పంటలకు పెద్ద ఎత్తున నష్టం చేసింది. సుమారు 50 వేలకు పైగా ఎకరాల్లో వరి పంట దెబ్బతిని ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంతే కాకుండా గాలుల తీవ్రతకు భారీవృక్షాలు సైతం నేలకొరిగాయి. అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పిడుగులు పడి పలువురు మృతి చెందగా.. చెట్టు కూలిన ఘటనలో ఒకరు మరణించారు. అత్యధికంగా వర్షపాతం నమోదైన ప్రాంతాల్లో కాకినాడ జిల్లా మొదటిస్థానంలో నిలిచింది. ఉమ్మడి చిత్తూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో కూడా వర్షాల ప్రభావం అధికంగానే ఉన్నట్టు అధికారులు వివరించారు. ఇక ఈ క్రమంలోనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు. తాజా పరిస్థితులపై విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్‌ని ఆరా తీశారు. తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు.

## నిర్మాణరంగాల్లో అవకాశాల కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్‌తో ఒప్పందం

అమరావతి: ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న అధునాతన సాంకేతికతను అందివచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా నైపుణ్య శిక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో ఏపి ప్రభుత్వం, ష్నైడర్ ఎలక్ట్రిక్ నడుమ ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఎ్రా), ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందువచ్చుకునేందుకు ప్రతిభావంతులైన బృందాలను తయారు చేయడమే ఈ ఒప్పందం లక్ష్యం. ఒప్పందం ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మార్చి, 2027వరకు ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, శిక్షణా కేంద్రాల్లో 20 అధునాతన ట్రైనింగ్ ల్యాబ్ లను ఏర్పాటుచేస్తారు. ఈ ల్యాబ్ లు అత్యాధునిక విద్యుత్, సౌరశక్తి వ్యవస్థలు, పారిశ్రామిక ఆటోమేషన్ పరికరాలను కలిగి ఉంటాయి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో 9వేల మంది యువతకు శిక్షణ ఇస్తారు. శిక్షణా పరికరాలు, వినియోగ వస్తువులు, డిజిటల్ సామగ్రి కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ సుమారు రూ. 5కోట్లు ఖర్చుచేస్తుంది. శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ మద్దతు కూడా ఫౌండేషన్ అందిస్తుంది. మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి మేరకు రూ.15 కోట్ల అంచనా తో మంగళగిరి లో ష్నైడర్ ఎలక్ట్రిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కు కంపెనీ అంగీకారం తెలిపింది. అనంతపురం లో ష్నైడర్ ఎలక్ట్రిక్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు, అల్లూరి సీతారామరాజు జిల్లా లో ష్నైడర్ ఎలక్ట్రిక్ మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్ పైలెట్ ప్రాజెక్టు నిర్వహించనున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మౌలిక సదుపాయాలను కల్పించి విద్యార్థులను శిక్షణ కార్యక్రమాలపై చైతన్యవంతం



చేస్తుంది. శిక్షణ కార్యక్రమాల కోసం 4 న్యాక్ సెంటర్లు (అమరావతి, కుప్పం, డిజిటల్ కమ్యూనిటీ భవన్- లంక, చిత్తూరు), 9 ప్రభుత్వ ఐటిఐలు (అరకు, రాజమండ్ర (బాలికలు), నర్సీపట్నం, నూజివీడు, ఒంగోలు (బాలుర), ఎ.ఎస్. పేట, కార్వేటినగరం (బాలికలు), కడప (మైనారిటీలు), శ్రీశైలం), 7 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు (శ్రీకాకుళం, గుంటూరు, అనంతపురం, చంద్రగిరి, నంద్యాల, గన్నవరం, ఒంగోలు) ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ యువతలో నైపుణ్య అంతరాన్ని తగ్గించి గ్రీన్, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ మేనేజింగ్ డైరెక్టర్ జి.గణేష్ కుమార్, ఏపీఎస్ ఎస్ డీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా కంట్రీ హెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ శర్మ, సీనియర్ జనరల్ మేనేజర్ రిచా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం వివరాలను ఇవ్వండి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలపై మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని జిల్లాల కలెక్టర్‌లను అకాల వర్షాలపై రిపోర్ట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారన్నారు. రంగు మారినా కూడా ధాన్యాన్ని కొనాలని సీఎం ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. విపత్తుల నిర్వహణ వర్షాలు.. పిడుగులకు సంబంధించి ఎప్పటికప్పుడు అలెర్ట్ చేస్తోందన్నారు. ఇంకా మెరుగ్గా విపత్తుల నిర్వహణ శాఖ వాతావరణం వివరాలు ఇవ్వాలని సీఎం సూచించారన్నారు. అధిక వర్షాలు వచ్చినప్పుడు ధాన్యం తడవడంతో , పంటనష్టం జరుగుతుందన్నారు. రేపటికి పూర్తి సమాచారం ఇవ్వమని సీఎం ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రాణ, ఆస్తి నష్టానికి వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, వడగాలులు, ఉరుముల, పిడుగుపాట్లు వంటి 30 సేవలు విపత్తు నివారణ శాఖ అందించాలని సీఎం సూచించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న గ్రాడ్యుయేట్‌లకు ఒక కామన్ టెస్ట్ పెట్టి పరిశ్రమల్లో ఉద్యోగాలు వచ్చేలా ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వం అవసరం అయితే ఒక ఏజెన్సీ సహాయంతో పరీక్ష నిర్వహణపై దృష్టి పెడుతుందని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి కోసం పనిచేయడం, ముఖ్యమంత్రి మెప్పుకోసం పని చేయడం జరిగేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజల్ సంతృప్తి, సేవలు మెరుగుగా అందించటం ద్వారా ప్రజల సంతృప్తి అనే అంశంపై పనిచేస్తోందని వెల్లడించారు. వేలమంది లబ్ధిదారుల అభిప్రాయం తీసుకున్నామని.. ప్రజల్లో సంతృప్తి పెరుగుతోందన్నారు. ఎన్టీఆర్ భరోసాపై ఎక్కువ పర్సెంటేజ్ పెరిగిందన్నారు. రెవిన్యూ, హౌసింగ్‌పై సీఎం రివ్యూ చేశారని... ఈ శాఖలపై కూడా ప్రజల్ సంతృప్తి శాతం పెరిగిందని చెప్పుకొచ్చారుర. వాట్సప్ గవర్నెన్స్‌పై ఏడు లక్షల అప్లికేషన్‌లు వచ్చాయన్నారు. ఐదు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు వినూత్న కార్యక్రమం ప్రభుత్వం చేస్తోందని తెలిపారు. రాబోయే పరిశ్రమలకు స్కిల్ ఉన్నవారిని గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జాబ్ డేటా యాప్ తయారుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. స్కిల్ టెస్ట్ కోసం ప్లాట్ ఫాం ఏర్పాటు చేస్తామన్నారు.

## బీసీల హక్కులను కాంగ్రెస్ తుంగలో తొక్కింది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఇటీవలే తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం కులగణన అని బీజేపీ రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ తెలిపారు. ఈ గొప్ప కార్యానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నా సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. బీసీ కులానికి చెందిన సంఘాలు దశాబ్దాల కాలం నుంచి వేచి చూస్తున్న తరుణంలో ప్రధాని మోదీ ఇలాంటి మంచి నిర్ణయం తీసుకోవడం శుభతరుణమని అన్నారు. 60 శాతం ఉన్న బీసీలకు ఉన్న హక్కులను పరిరక్షించేందుకు ఇతర సంక్షేమ పథకాల అమలు కోసం మోదీ మంచి నిర్ణయం తీసుకున్నారని పాకా సత్యనారాయణ వ్యాఖ్యానించారు. 1931నుంచి ఎలాంటి గణంకాలు తీసుకోకుండా బీసీలను ఊహ జనకంగా మాత్రమే ఉంచారని పాకా సత్యనారాయణ అన్నారు. సోమవారం విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో పాకా సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నిర్లక్ష్యంతో బీసీలకి అన్యాయం జరిగిందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితా ఆధారంగా గణంకాలు చేయటం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని వివరించారు. 102వ రాజ్యాంగ సవరణ ఆధారంగా బీసీలకు ఉన్న హక్కులను ఇప్పుడు ఉన్న గణంకాలతో సరిచేయడం సాధ్యమవుతుందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో బీసీలకు ఉన్న హక్కులను సైతం కాంగ్రెస్ తుంగలో తొక్కిందని పాకా సత్యనారాయణ విమర్శించారు. బీసీలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌కి దక్కిందని పాకా సత్యనారాయణ విమర్శలు చేశారు.

## పోలీస్ అధికారులపై హైకోర్టు ఆగ్రహం





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పోలీస్ అధికారులపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీందర్ రెడ్డి కేసులో అరెస్ట్ సమయం, తేదీపై తప్పుడు అఫిడవిట్లు ఇచ్చారని ఫైరయ్యింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు వేసిన అఫిడవిట్లలో సమాచారం తప్పని హైకోర్టు తేల్చింది. 2024 నవంబర్ 8న అరెస్ట్ చేసి 10న చేశామని ఎలా చెప్తారు? అని ప్రశ్నించింది. తాము తీసుకోబోయే చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలని హైకోర్టు సూచించింది. సోషల్ మీడియాలో తమకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టారని కూటమి ప్రభుత్వం గతేడాది నవంబర్లో వైఎస్సార్ జిల్లాకు చెందిన వర్రా రవీంద్రరెడ్డిపై అక్రమ కేసులు బనాయించింది. పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్లో వుల్లప్పగారి హరి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసింది. రవీంద్రరెడ్డితో పాటు అతడికి ఆశ్రయం కల్పించిన కమలాపురం మండలం నల్లింగాయపల్లెకు చెందిన గుర్రంపాటి సుబ్బారెడ్డి అలియాస్ సుబ్బారెడ్డి, ఎర్రగుంట్ల మండలం సున్నపురాళ్లపల్లెకు చెందిన గురజాల ఉదయ్కుమార్రెడ్డిలు కూడా కారులో ఉండటాన్ని గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ముందస్తు బెయిల్ కోరిన మాజీ ఐఏఎస్ ధనుంజయరెడ్డి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ మద్యం కుంభకోణంలో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ముగ్గురు అనుమానితులు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లపై నేడు విచారణ జరిగింది. మాజీ సీఎం జగన్ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి, ఓఎస్డ్ కృష్ణమోహన్రెడ్డి, భారతీ సిమెంట్స్ పూర్తి కాలవు డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో నేడు విచారణ చేపట్టిన జస్టిస్ పార్థివాలా నేతృత్వంలోని ధర్మాసనం.. హైకోర్టులో విచారణ పెండింగ్లో ఉన్నందున ఎలాంటి మధ్యంతర ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసింది. అరెస్ట్ చేయకుండా ఉండేందుకు స్టే ఇవ్వాలని ఆ ముగ్గురి తరవు న్యాయవాదులు కోరగా ధర్మాసనం నిరాకరించింది. అలా ఇవ్వడం కుదరదని ప్రభుత్వం తరవు న్యాయవాదులు స్పష్టం చేశారు.

## పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన అంతర్జాతీయ నిపుణుల బృందం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పోలవరం ప్రాజెక్టు ను సోమవారం అంతర్జాతీయ నిపుణుల బృందం సందర్శించింది. అక్కడ జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను పరిశీలించి జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులకు తగు సూచనలు సలహాలను ఇస్తోంది. అంతర్జాతీయ నిపుణులు రిచర్డ్ డొన్నెల్లి, సీన్ హించ్ బెర్గర్, జియాన్ఫ్రాంకో డి సికో, డేవిడ్ బి పాల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించారు. వీరితో పాటుగా పి పి ఏ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, కేంద్ర జలసంఘం అధికారులు సరబ్జిత్ సింగ్ భక్షి, రాకేష్ తోతేజ, అశ్వనీకుమార్ వర్మ, గౌరవ్ తివారీ, హేమంత్ గౌతమ్, సి ఎస్ ఎం ఆర్ ఎస్ అధికారులు మనీష్ గుప్తా, లలిత్ కుమార్ సోలంకి పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. పోలవరం ప్రాజెక్ట్ సి ఈ కే నరసింహ మూర్తి, ఎం ఈ ఐ ఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్ బాబు పనుల వివరాలను నిపుణుల బృందం, అధికారులకు వివరించారు. నిపుణుల బృందం సభ్యులు డయాఫ్రం వాల్ పనులు, భూమి పటిష్టత, జరుగుతున్న తీరు, ఎగువ కాఫర్ డ్యామ్ పటిష్టత పనులు పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతానికి వచ్చిన నిపుణుల బృందం తొలుత జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సమావేశం అయ్యారు.

## రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యం : అద్దంకి దయాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. జనగామ జిల్లా పాలకుర్తిలోని బ్యాఎందావన్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ తీరును తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా ఆ సభలో కేసీఆర్ తన కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీష్ రావులకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని ఎద్దేవా చేశారు. ఇగ నీవు అధికారంలోకి రావడం లేదు, సచ్చేది లేదు అని వ్యాఖ్యానించిన దయాకర్, కేసీఆర్‌కు రేవంత్ రెడ్డిని తట్టుకోవడం అంత ఈజీ కాదని స్పష్టం చేశారు. అలాగే.. నువ్వు ఉద్యమ నాయకుడి అని చెప్పుకుంటావు. 9 సంవత్సరాలుగా సీఎంగా ఉన్నావు. ఒక్క సభ కోసం వందల కోట్లు ఖర్చు పెట్టావు. కానీ, రేవంత్ రెడ్డి ఒక్కరే నిన్ను రాజకీయంగా పూర్తిగా కుదిపేశాడు. ఆ దెబ్బకి నీవు ఇప్పటివరకు కోలుకోలేదని వ్యాఖ్యానించారు. అదేవిధంగా, కేటీఆర్‌ను బీఆర్ఎస్ పార్టీ జనతా గ్యారేజ్ అన్నావు.. కానీ, ఆ గ్యారేజ్‌లో తానే తన కొడుకును సంపేస్తున్నాడు అని విమర్శించారు. బీజేపీ పార్టీపై కూడా అద్దంకి దయాకర్ తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ ఒక బిల్లా రంగ పార్టీ. అందులో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లాంటి నేతలు బిల్లా రంగ నాయకులుగా వ్యవహరిస్తున్నారు. ఒకప్పుడు కులగణనకు వ్యతిరేకంగా మాట్లాడిన బీజేపీ నాయకులు, ఇప్పుడు మోడీ ప్రభుత్వం కులగణన చేస్తామంటే సంతోషంగా స్పందిస్తున్నారని తెలిపారు.

# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

● పీఎం సడక్ యోజన కిందదేశ వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం ● రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారు ● వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయి ● ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉంది ● భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది ● మేడారం, భద్రాచలం, బాసరకు జాతీయ రహదారులతో అనుసంధానం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృాద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృాద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృాద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పుర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ–మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల–కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించుకోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుంది అని నితిన్ గడ్కరీ తెలిపారు.

## వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వికారాబాద్ జిల్లా ధరూర్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలన్నారు. పురుగు మందులు, యూరియా వాడకం బాగా తగ్గించాలని సూచించారు. యూరియా అధికంగా వాడి.. మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ వునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయి అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## అవి ప్రభుత్వ హత్యలు : హరీష్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ ముఖ్య నేత, మాజీ మంత్రి హరీష్ రావు సోమవారం సిద్ధిపేట మార్కెట్ యార్డ్ లో పర్యటించారు . తడిచిన దాన్యాన్ని పరిశీలించారు. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ, తడిచిన ధాన్యం వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం, పది రోజుల నుంచి కొనుగోలు ప్రక్రియ జరగడం లేదని విమర్శించారు. మార్కెట్లో వంద లారీలు ధాన్యం తడిసిపోయి ఉన్నాయని, వడ్ల కుప్పల మీదనే రైతులు ప్రాణాలు వదులుతున్నారని హరీష్ రావు అన్నారు. ఇప్పటికే ఐదుగురు రైతులు ధాన్యవు కుప్పల మీదనే ప్రాణాలు వదిలారన్నారు. ఇవి సాధారణ మరణాలు కావని, ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ ఈ ప్రభుత్వానికి రైతుల మీద లేదని విమర్శించారు. అందాల పోటీలపై సీఎం రివ్యూల మీద రివ్యూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అందాల పోటీలు అన్నం పెడతాయా అని ప్రశ్నించారు. ధాన్యం ఐదు కిలోల తరుగు తీస్తున్నారని.. దీనిపై యాక్షన్ ఏదని అన్నారు. తాలు, తరుగు పేరిట కోతలు పెడుతున్నారని.. ప్రభుత్వం నుంచి రైతులకు ధైర్యం చెప్పే మాటలు రావడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఓట్టు పెట్టీ మాట తప్పిన ఫలితమేమో ఈ అకాల నష్టం అనిపిస్తుందన్నారు. సీఎం మాట తప్పడం వల్లే ప్రకృాఎతి పగ పట్టినట్లు కనిపిస్తోందన్నారు.

# అప్పులు పుట్టట్లే



● స్వీయ నియంత్రణే దీనికి పరిష్కారం ● బాధ్యత గల వారు బాధ్యతగా వ్యవహరించాలి ● ఉద్యోగ సంఘాల నాయకుల్లారా.. రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబ పరువును బజారున పడేయొద్దు ● రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది.. నన్ను కోసినా వచ్చిన ఆదాయానికి మించి నేను ఏం చేయలేను ● ఆర్థిక విధ్వంసం చేసిన వ్యక్తి ఇపుడు ఫామ్ హౌస్‌లో హాయిగా పడుకున్నారు ● ఉద్యోగ సంఘాల నాయకుల్లారా ఇప్పుడు కావాల్సింది సమరం కాదు సమయస్ఫూర్తి, సంయమనం ● జీ అవార్డ్స్-2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః గత ప్రభుత్వ నిర్వహాకం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పు పట్టడం లేదని, ఆదుకోవాల్సిన కేంద్రం సహాయం అందించడం లేదని, బ్యాంకర్లు కూడా మొహం చాటేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేధన వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా.. రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబ పరువును బజారున పడేయొద్దు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది.. నన్ను కోసినా వచ్చిన ఆదాయానికి మించి నేను ఏం చేయలేను అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక విధ్వంసం చేసిన వ్యక్తి ఇపుడు ఫామ్ హౌస్ లో హాయిగా పడుకున్నారు. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా ఇప్పుడు కావాల్సింది సమరం కాదు సమయస్ఫూర్తి, సంయమనం పాటించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. సోమవారం జీ అవార్డ్స్–2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో పోలీసులు నూటికి నూరుశాతం శాంతిభద్రతలు కాపాడుతున్నారు . తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడి ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోంది. దేశ సరిహద్దుల్లోని సైనికుల్లా రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షిస్తున్నారు. పోలీస్ ఉద్యోగం కత్తిమీద సాము లాంటిది. విధి నిర్వహణలో పోలీసులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు కాబట్టే మనం ప్రశాంతంగా ఉండగలుగుతున్నాం. ప్రజా ప్రభుత్వంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా అందిస్తున్నాం. విధి నిర్వహణలో మరణించిన ఐపీఎస్ ల కుటుంబాలకు రూ.2 కోట్లు. అడిషనల్ ఎస్పీ, ఎస్పీ ల కుటుంబాలకు రూ. కోటిన్నర అందిస్తున్నాం. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలను ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వంలో చర్యలు తీసుకున్నాం. పోలీస్ పిల్లల భవిష్యత్ కోసం 50 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించుకున్నాం. వారికి మంచి భవిష్యత్ ను అందించే బాధ్యత మాది. డ్రగ్స్ నియంత్రణకు యాంటీ నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నాం. మారుతున్న కాలంతో పాటు నేరగాళ్లు కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణకు ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేశా. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా? ఎందుకు మీ సమరం గతంలో లేని విధంగా మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా? ప్రతీ నెలా ఏడు వేల కోట్లు ప్రతీ నెలా కట్టాల్సిన పరిస్థితి ప్రభుత్వానిది. గత పాలకులు 8500 కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు పెట్టి వెళ్లారు. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి.. అవన్నీ వాళ్లు చెల్లించకుండా పెండింగ్ పెట్టి వెళ్లిన బకాయిలే. కేవలం పదహారు నెలల్లో మేం 30 వేల కోట్ల నగదు రైతుల ఖాతాలకు బదిలీ చేశాం. ఉచిత విద్యుత్ అని చెప్పి విద్యుత్ శాఖకు బకాయిలు పెట్టి వెళ్లారు. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు కొనుగోలు చేసి సింగరేణికిబకాయి పెట్టి వెళ్లారు. ప్రాజెక్టులు కట్టామని చెప్పి .. కాంట్రాక్టర్లకు బకాయిలు పెట్టారు. 11 శాతం వడ్డీకి అప్పులు తెచ్చారు.. ఇంతకంటే దుర్మార్గం ఉంటుందా? ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు మనమంతా కలిస్తేనే ప్రభుత్వం మనం పాలకులం కాదు సేవకులం. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిన ఉద్యోగ సంఘాల నాయకులు సమరం అని అంటుంద్రు ఎవరిపై సమరం ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాల నాయకులపై లేదా? ఉద్యోగ సంఘాల నాయకులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాఏదైనా సమస్య ఉంటే చర్చించుకుందాం. మనం సమరం చేయడానికి ఇక్కడ లేము.. ప్రజలకు సేవచేయడానికే ఇక్కడ ఉన్నాం. ప్రజలపై యుద్ధం చేసిన వాళ్లు బాగుపడినవారు ఎవరూ లేరు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచాలనే రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దు కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. బాధ్యతగా వ్యవహరించాల్సిన మీరు బాధ్యత మరిచి వ్యవహరిస్తే తెలంగాణ సమాజం సహించదు అప్పులు వుట్టినా ఏదైనా చేయొచ్చు.. కానీ ఎక్కడా అప్పు వుట్టడంలేదు. స్వీయ నియంత్రణనే దీనికి పరిష్కారం. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా.. రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబ పరువును బజారున పడేయొద్దు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది.. నన్ను కోసినా వచ్చిన ఆదాయానికి మించి నేను ఏం చేయలేను. ఆర్థిక విధ్వంసం చేసిన వ్యక్తి ఇపుడు ఫామ్ హౌస్ లో హాయిగా పడుకున్నారు. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా ఇప్పుడు కావాల్సింది సమరం కాదు సమయస్ఫూర్తి, సంయమనం. మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా తెలంగాణను మళ్లీ కోతుల గుంపుకు అప్పగించొద్దు.

## ఆర్టీసీ ఆస్పత్రిలో డీఎన్బీ పీజీ మెడికల్ కోర్సులు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్ తార్నాకలోని టీజీఎస్ఆర్టీసీ ఆస్పత్రిలో డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డ్ (డీఎన్బీ) పీజీ మెడికల్ కోర్సులకు అనుమతి లభించింది. మూడు విభాగాల్లో ఏడు సీట్లను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్(ఎన్బీఈఎంఎస్) మంజూరు చేసింది. డీఎన్బీ పీజీ మెడికల్ కోర్సులకు అనుమతి కోరుతూ ఎన్బీఈఎంఎస్కు ఇటీవల టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం దరఖాస్తు చేసింది. ఆర్టీసీ ఉద్యోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించేందుకు తమ ఆసుపత్రిలో పీజీ మెడికల్ కోర్సులకు అక్రిడిటేషన్ ఇవ్వాలని ప్రతిపాదించింది. ఈ దరఖాస్తును సమగ్రంగా పరిశీలించిన ఎన్బీఈఎంఎస్.. జనరల్ మెడిసిన్ 3 సీట్లను, జనరల్ సర్జరీ 2 సీట్లను, ఆర్థోపెడిక్ సర్జరీ 2 సీట్లను మంజూరు చేసింది. మూడేండ్ల పీజీ కోర్సులకు నీట్ ఆధారంగా, 2 ఏండ్ల డిప్లొమా కోర్సులకు డీఎన్బీ–పీడీసీఈటీ ద్వారా ప్రవేశాలు జరుగుతాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఈ కోర్సులు ప్రారంభం కానున్నాయి. తార్నాక ఆసుపత్రిలో డీఎన్బీ పీజీ మెడికల్ కోర్సులకు అనుమతి లభించడంపై టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ డీఎన్బీ పీజీ కోర్సులకు అనుమతి లభించడంతో ఆస్పత్రిలో వైద్య సేవలు మరింత బలోపేతమవుతాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కోర్సుల వల్ల నాణ్యమైన వైద్యులు తమ ఆస్పత్రిలో ప్రాక్టిస్ చేస్తారని, ఇది ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.

# మే 15న పోచంపల్లికి మిస్ వరల్డ్ పోటీదారులు

● పోచంపల్లి ఇక్కత్‌పై అంతర్జాతీయ దృష్టిని కేంద్రీకరిస్తుంది ● నేత కళాకారులతో సంభాషించనున్న మిస్ వరల్డ్ గ్రూప్2 పోటీదారులు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ 2025 పోటీలు జరగబోతున్న సంగతి తెలిసిందే. అయితే ఒక ఉత్సాహభరితమైన సాంస్కృాఎతిక ప్రదర్శనలో భాగస్వాములు అవుతున్న మిస్ వరల్డ్ 2025 గ్రూప్ –2 పోటీదారులు మే 15న ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామం పోచంపల్లిని సందర్శించనున్నట్లు విభాగం అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలలో ఒకటైన పోచంపల్లి ఇక్కత్ పై ప్రపంచ దృాఎష్టిని ఆకర్షించనుంది. తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పోచంపల్లి, దాని సంక్లిష్టమైన ఇక్కత్ నేత పద్ధతులకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంది. పోచంపల్లిని యునెస్కో ప్రపంచంలోని ఉత్తమ పర్యాటక గ్రామంగా గుర్తించింది. ఇది చేతిపనులు, సంస్కృాఎతి, వారసత్వానికి సజీవ మ్యూజియం. మిస్ వరల్డ్ పోటీదారులు ఇక్కత్ సాంప్రదాయ టై–అండ్–డై ప్రక్రియను అనుభవిస్తారు. నిష్ణాతులైన నేత కార్మికులతో సంభాషిస్తారు. అలాగే హైదరాబాద్ నిజాంలు ఒకప్పుడు అభిమానించిన డబుల్ ఇకాట్ కళాఖండం అయిన ఐకానిక్ టెలియా రుమల్ తయారీని చూస్తారు. ఆచార్య వినోబా భావే నేతృాఎత్వంలోని భూదాన్ ఉద్యమంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన ఈ గ్రామం వస్త్ర కళాత్మకత, సామాజిక–సాంస్కృాఎతిక వారసత్వం అరుదైన మిశ్రమాన్ని అందిస్తుంది. మిస్ వరల్డ్ వేదిక అపూర్వమైన అంతర్జాతీయ దృాఎశ్యమానతను అందిస్తున్నందున, ఈ ప్రతిష్టాత్మక సందర్శన తెలంగాణ రాష్ట్ర గొప్ప చేనేత వారసత్వాన్ని ప్రపంచ పటంలో ఉంచుతుంది. పోచంపల్లి శక్తివంతమైన నేత, గ్రామీణ హస్తకళ ఇంకా సాంస్కృాఎతిక లోతును ప్రదర్శించడం ద్వారా, ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న చేనేత అభిమానులకు భారతదేశ జీవన సంప్రదాయాల శక్తివంతమైన వేడుకగా మారుతుంది. ఈ నెల చివర్లో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే కోసం అంచనాలు పెరుగుతున్న కొద్దీ, పోచంపల్లి సందర్శన ఒక హైలైట్‌గా ఉండనుంది. దీనితో చేనేత వారసత్వాన్ని, మగ్గం తెలంగాణ కథను ప్రపంచానికి తెలియజేస్తుంది.

## మిస్ వరల్డ్ ఏర్పాట్లు ఘనంగా ఉండాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజికి దాదావు మూడు వేల మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. వివిధ దేశాల నుంచి పోటీలకు వచ్చే వారిని తెలంగాణ సంస్కృాఎతి సంప్రదాయాలతో స్వాగతించాలని, పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కగా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అధికారులందరూ సమర్థంగా తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు మంత్రులు జూపల్లి కృాఎష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృాఎష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మే 10 నుంచి 31వ తేదీ వరకు వరుసగా జరిగే కార్యక్రమాల షెడ్యూలుకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవం నుంచీ 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని చార్మినార్, లాడ్ బజార్తో పాటు తెలంగాణ తల్లి, సెక్రెటేరియట్తో పాటు రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్న నేపథ్యంలో, అవసరమైన రవాణా, వసతులు కల్పించాలన్నారు. అక్కడ భద్రత కట్టుదిట్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనుకోని అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ ప్రణాళికలను అధికారులు రూపొందించుకోవాలని ఆదేశించారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హైదరాబ్లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఈదురు గాలులు, వర్షాలు వచ్చినా గ్రేటర్ సిటీ పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్‌ఎంసీతో పాటు హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిస్ వరల్డ్ కు వచ్చే విదేశీ అతిథులు బస చేసే హోటళ్లతో పాటు గచ్చిబౌలి స్టేడియం, చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రెటేరియట్ పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరపున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలని ముఖ్యమంత్రి చెప్పారు.

# సమ్మె చేయొద్దు

● ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది ● సమస్యలను ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చు ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఆర్టీసీ సమస్యలను ఎప్పుడైనా ప్రభుత్వం దృాఎష్టికి తీసుకురావచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు మంత్రిని కలిసి తమ ఇబ్బందులను ఆయన దృాఎష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సమస్యలను వినడానికి సీఎంతో పాటు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమంతో పాటు ప్రయాణికుల సౌకర్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. సంస్థ ఇప్పుడిప్పుడే నష్టాల నుంచి కోలుకుంటోందని, సమస్యలు తగ్గుతున్నాయని వివరించారు. ఈ దశలో సమ్మె చేయవద్దని కార్మిక సంఘాల నేతలకు సూచించారు. సిబ్బంది సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు ఆర్టీసీని నిర్వీర్యం చేసింది. కొత్తగా ఒక్క బస్సు కొనలేదు.. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. ఉద్యోగుల సీసీఎస్, పీఎఫ్ డబ్బులు వాడుకున్నారు. కాంగ్రెస్ హయాంలో సంస్థ ఉద్యోగులకు బాండ్ మొత్తం రూ.400 కోట్లు చెల్లించాం. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ రూ.1039 కోట్లు చెల్లించాం. సీసీఎస్ బకాయిలు రూ.345 కోట్లు చెల్లించాం. 1500 మందికి కారుణ్య నియామకాలు పూర్తి చేశాం. ఆర్టీసీలో కొత్తగా 3,038 మంది నియామకానికి అనుమతి ఇచ్చాం. అని పొన్నం ప్రభాకర్ వారికి వివరించారు.

## రేపు ఆర్టీసీ సమ్మె

7న సమ్మెకు పిలుపునిచ్చిన తెలంగాణ ఆర్టీసీ జేఏసీ.. సమ్మె సన్నద్ధతలో భాగంగా భారీ ఎత్తున కార్మికులతో ప్రదర్శన నిర్వహించింది. ఆర్టీసీ కళాభవన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ.. బస్ భవన్ వరకు కొనసాగనుంది. తమ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్లామని, విధిలేని పరిస్థితుల్లో సమ్మె నోటీసులు కూడా ఇచ్చామని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలిపారు. అయినప్పటికి యాజమాన్యం చర్చలకు ఆహ్వానించకపోవడంతో సమ్మె సన్నద్ధతలో భాగంగా కవాతు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆర్టీసీ కార్మికుల ర్యాలీ దృాఎష్ట్యా పోలీసులను భారీగా మోహరించారు.

# రాష్ట్ర గవర్నర్‌తో బీసీ సంఘాల భేటీ

● బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపిన బీసీ సంఘాల నేతలు ● దేశవ్యాప్తంగా కులగణన చేస్తామన్న ప్రధానికి ధన్యవాదాలు తెలిపిన బీసీ సంఘాల నేతలు ● బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేలా కేంద్రంతో మాట్లాడాలని గవర్నర్‌ను కోరిన బీసీ నేతలు ● బీసీల పోరాట ఫలితంగానే కేంద్రం కులగననకు ఒప్పకుంది ● 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం ● గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన అనంతరం మీడియాతో జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు విద్యా, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లును రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారు ఎలాంటి సవరణలు లేకుండా యధావిధిగా ఆమోదించి రాష్ట్రపతికి పంపించిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బీసీ సంఘాల ప్రతినిధుల బ్యాఎందం నేడు హైదరాబాదులోని రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారిని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా గవర్నర్ గారిని బీసీ సంఘాల నేతలు శాలువాతో సత్కరించి, వుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన కులగణన, అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై ఏకగ్రీవంగా చేసిన బీసీ బిల్లు, అలాగే ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనాభా లెక్కలలో సమగ్ర కులగణను చేపట్టాలని నిర్ణయించడం తదితర అంశాలపై గవర్నర్ తో జరిగిన భేటీలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఇదే సమయంలో జాతీయ స్థాయిలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాడాన్ని అభినందిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి కేంద్ర క్యాబినెట్ కూడా గవర్నర్ ద్వారా బీసీ ప్రతినిధుల బ్యాఎందం ధన్యవాదాలు తెలిపినట్లు వారు తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీన బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన బీసీల పోరు గర్జన మహా ధర్నాలో 42 మంది పార్లమెంట్ సభ్యులు, 18 రాజకీయ పార్టీలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి గారు పాల్గొనడంతో దేశస్థాయిలో కులగనన అంశం తీవ్రంగా చర్చకు రావడం, దేశంలో తెలంగాణ బీహార్ లో జరిగిన కులగణనతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగిందని, కులగణన చేయమని సుప్రీంకోర్టుకు రాతపూర్వకంగా అపిడవిట్టు సమర్పించిన కేంద్ర ప్రభుత్వం ఈరోజు కులగణన చేస్తామని వెల్లడించడం ఇది బీసీల పోరాట విజయంగా భావిస్తున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే కులగణన పూర్తి చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ బిల్లు చేసినందున కేంద్ర ప్రభుత్వం కులగణన పట్ల సానుకూల వైఖరి ఉందని తాము అనుకుంటున్నామని ఒకవేళ కులగణణ పై సానుకూల వైఖరి ఉంటే తెలంగాణ ప్రభుత్వం పంపిన 42 శాతం బీసీ బిల్లును తక్షణమే ఆమోదించి తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి చట్ట రూపంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల తమిళనాడు కేసు సందర్భంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం బీసీ బిల్లు కూడా మూడు నెలల్లోనే తేల్చాల్సిన బాధ్యత రాష్ట్రపతి కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఎలాంటి జాప్యం లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చన సరే బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపాలని లేకుంటే మరొకసారి ఉద్యమం పెద్ద ఎత్తున నిర్వహించక తప్పదని ఆయన హెచ్చరించారు. గవర్నర్ ను కలిసిన బీసీ ప్రతినిది బ్యాఎందంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాక్ కి యుద్ధం ఆర్థిక ఆత్మహత్యే

ప్రపంచంలో శాంతి అనేది అభివృద్ధి, స్థిరత, ప్రజల సంక్షేమానికి అవసరమైన ప్రధాన మూలస్తంభం. ప్రత్యేకంగా అణ్వాయుధాలున్న దేశాల మధ్య యుద్ధ భీకర ప్రభావాలంటే ఊహించలేనివి. దశాబ్దాలుగా ఒకే ప్రదేశంలో రెండు పరస్పర విరుద్ధ శక్తులుగా నిలబడిన భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య సంబంధాలు ఎన్నో సమస్యలతో నిండి ఉన్నాయి. 1947లో విభజన తర్వాత ఈ రెండు దేశాలు ఇప్పటికే మూడు సార్లు పాక్షికంగా యుద్ధాలు జరిగాయి .ప్రస్తుత కాలంలో ప్రపంచ దేశాలు ఆర్థికంగా ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉండటంతో, ఒక యుద్ధం కేవలం సరిహద్దులకే పరిమితం కాకుండా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం చూపుతుంది

భారతదేశం ఇప్పటికే రక్షణ రంగానికి భారీగా ఖర్చు చేస్తోంది. 2024–25 సంవత్సరానికి రూ. 6.21 లక్షల కోట్ల బడ్జెట్ మంజూరైంది. ఇది భారత ప్రభుత్వ మొత్తం బడ్జెట్లో 13% ఉంటుంది. యుద్ధం జరిగితే ఇది తాత్కాలికంగా 25% వరకు పెరిగే అవకాశముంది. పాకిస్తాన్ మాత్రం రక్షణ బడ్జెట్కు 1.5 ట్రిలియన్ పికె ఆర్ కేటాయిస్తోంది, కానీ ఇది వారి మొత్తం బడ్జెట్లో సుమారు 20%ని అధిగమిస్తోంది. యుద్ధం జరిగితే ఈ వ్యయం వారు భరించలేరు. భారతదేశం వద్ద 640 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయి. ఇది దేశానికి తక్కువ తరగతిలో చమురు ధరలు, దిగుమతులు నిర్వహించేందుకు సహాయపడుతుంది. పాకిస్తాన్ వద్ద కేవలం 3.5 బిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి, ఇది మూడు వారాల దిగుమతులకు సరిపోతుంది. యుద్ధ సమయంలో దిగుమతులు నిలిపివేయబడితే, దేశం పూర్తిగా పారిశ్రామికంగా కుప్పకూలే ప్రమాదం ఉంది.యుద్ధం సమయంలో చమురు ధరలు భారీగా పెరగడంతో ద్రవ్యోల్బణం పెరుగుతుంది. భారతదేశంలో ఇది తాత్కాలిక ప్రభావం మాత్రమే అయినా, దాదాపు 6–7% వరకూ ద్రవ్యోల్బణం చేరవచ్చు. పాకిస్తాన్లో ఇది 30% పైకి వెళ్తుంది. ప్రస్తుతం పాకిస్తాన్ రూపాయి విలువ డాలర్ కి కు 287 పీకేఆర్ ఉంది. ఇది 350–400 పై కె ఆర్ వరకూ పడిపోవచ్చు. దిగుమతులు ఖరీదవుతాయి.

భారతదేశం 2024లో సుమారు 6.8% వృద్ధి రేటుతో ఉంది. యుద్ధం జరిగితే ఇది 4% –5%కి పడిపోవచ్చు. కానీ పాకిస్తాన్ ఇప్పటికే 0.29% వద్ద ఉంది. యుద్ధం వల్ల –3% కు చేరే ప్రమాదం ఉంది. ఇది వందలాదికం పెనీల మూతపడటానికి దారితీస్తుంది.భారతదేశం ఐటి, మెడిసిన్, వ్యవసాయం, మోటారు వాహనాలు, సాఫ్ట్వేర్ వంటి రంగాలలో ప్రపంచానికి ప్రధాన ఎగుమతిదారు. యుద్ధం కారణంగా కొన్ని దేశాల నుంచి ఆంక్షలు ఎదురైనా, స్వదేశీ మార్కెట్ వల్ల దీనిని భరించగలదు. పాకిస్తాన్కు ఎగుమతులపై ఆధారపడే రంగాలు (టెక్స్టైల్, వ్యవసాయం, పండ్లు) పూర్తిగా నిలిచిపోతాయి. ముఖ్యంగా గుడ్స్ ట్రాన్స్పోర్ట్ నిలిపివేయడం వల్ల రోజువారీ ఆదాయం కోల్పోతారు.యుద్ధ సమయంలో మానవ వనరుల అవసరాలు మారతాయి. భారతదేశం లో అయితే రక్షణ రంగం మరియు తయారీ రంగాల్లో కొంత ఉద్యోగావకాశం ఏర్పడుతుంది. అయితే సేవా రంగాల్లో ఇబ్బంది ఉంటుంది. పాకిస్తాన్లో నిరుద్యోగం ఇప్పటికే 8.5% ఉంది. యుద్ధంతో ఇది 15%–%20%కి చేరే ప్రమాదం ఉంది.

యుద్ధం జరగగానే విదేశీ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకునే ప్రమాదం ఉంది. భారతదేశంలో ఇది తాత్కాలిక స్థిరతకే దారితీస్తుంది. కానీ దేశీయ పెట్టుబడిదారుల నమ్మకం ఉండటంతో మార్కెట్లు తిరిగి నిలబడగలవు. పాకిస్తాన్ స్టాక్ ఎక్స్చేంజ్ మాత్రం 2008 తర్వాత మరోసారి భయంకరంగా కుప్పకూలే అవకాశముంది.

భారతదేశం వ్యవసాయం పట్ల ప్రాధాన్యత ఇస్తూ పీఎం కిసాన్, పి ఎం ఎఫ్ బి వై వంటి పథకాలు అమలు చేస్తోంది. యుద్ధం వల్ల కొన్ని ప్రాంతాల్లో సాగు నిలిపివేయాల్సి వచ్చినా, ఆహార భద్రతకు పెద్దగా ఇబ్బంది లేదు. కానీ పాకిస్తాన్ వ్యవసాయం శాతం అనేకంగా ఎగుమతులపై ఆధారపడుతుంది. సాగు భూములు ధ్వంసం అయినపుడు రైతులకు ఆదాయ వనరులే ఉండవు. భారతదేశం ఆరోగ్యం, విద్య, భద్రత రంగాల్లో భారీ ప్రణాళికలు అమలు చేస్తోంది. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్, ఉజ్వలా, స్వచ్ఛ భారత్ వంటి పథకాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తాయి. కానీ పాకిస్తాన్లో ఇలాంటి ఆధునిక పథకాలు లేకపోవడం వల్ల సాధారణ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. ప్రభుత్వం వారికి మౌలిక సదుపాయాలూ అందించలేని స్థితిలో పడుతుంది.

భారతదేశం ఇప్పుడు క్వాడ్ , ఎస్ సి ఓ , బ్రిక్స్ వంటి సంస్థల్లో కీలక పాత్ర పోషిస్తోంది. అమెరికా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జపాన్, ఇజ్రాయెల్ వంటి దేశాల మద్దతుతో ఉంది. పాకిస్తాన్కు మద్దతు చైనా, టర్కీ వంటి కొన్ని దేశాలకే పరిమితం.అంతర్జాతీయ ద్రవ్య నిధి,ప్రపంచ బ్యాంకు వంటి సంస్థలు కొత్త రుణాల జారీపై ఆంక్షలు విధించవచ్చు.

యుద్ధంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోతారు. వేలాది కుటుంబాలు ఇళ్లను కోల్పోతాయి. భారతదేశం ఈ తరహా సంక్షోభాలను మానవీయం ఆధారంగా నిర్వహించగలదు. పాకిస్తాన్కు అయితే విపత్తు నిర్వహణ వ్యవస్థలు చాలా బలహీనంగా ఉన్నాయి. అంతేకాకుండా, దేశం నుంచి లక్షలాది శరణార్థులు మిగిలిన దేశాలకీ పారిపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతుంది.

పాకిస్తాన్లో మౌలిక వసతులు ఇప్పటికే పరిమితంగా ఉన్నాయి. వాటిపై దాడులు జరిగితే, వాటిని తిరిగి నిర్మించడానికి నిధులే ఉండవు. భారతదేశంలో నేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పైప్లైన్ ద్వారా మౌలిక రంగం బలంగా ఉంది. అయినా కొన్ని ప్రాంతాల్లో తిరిగి నిర్మాణానికి ఖర్చు పడుతుంది.

భారతదేశం మార్కెట్ చాలా పెద్దది. రాష్ట్రాల మధ్య వాణిజ్యం నిలిచినా, స్థానిక వినియోగం నిలబడుతుంది. కానీ పాకిస్తాన్లో వాణిజ్యం అంతంత మాత్రమే. వినియోగ సామర్థ్యం ద్రవ్యోల్బణం వల్ల తక్కువ అవుతుంది. నిత్యావసర వస్తువుల కొరత తలెత్తుతుంది.

భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ఐటీ దేశాల్లో ఒకటి. డిజిటల్ ఇండియా ద్వారా డిజిటల్ లావాదేవీలు కొనసాగవచ్చు. ఆర్థిక వ్యవస్థకు డిజిటల్ బ్యాక్బోన్ వల్ల నష్టం తగ్గుతుంది. పాకిస్తాన్లో డిజిటల్ మౌలిక వసతులు తక్కువగా ఉండటం వల్ల ఆర్థిక వ్యవహారాలే నిలిచిపోతాయి.

ఈ విశ్లేషణలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే, పాకిస్తాన్కు యుద్ధం చేయడం అంటే ఆర్థిక ఆత్మహత్యే. ఇది నష్టమే కానీ లాభం కాదు. భారతదేశానికి కూడా తాత్కాలికంగా ఇబ్బందులు తలెత్తినప్పటికీ, దీని బలమైన ఆర్థిక వ్యవస్థ కారణంగా అవి అధిగమించగలదు. శాంతి మార్గమే దీర్ఘకాలిక అభివృద్ధికి సాధ్యం చేసే మార్గం. చర్చలు, సహకారం, సహనం, అంతర్జాతీయ న్యాయం ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యం అవుతుంది. యుద్ధం ఎప్పటికీ పరిష్కారం కాదు బీ ఇది అభివృద్ధి వ్యతిరేకం.

# శివానంద్ బాబా జీవితం అందరికి ఆదర్శం!

తేజస్వి
హైదరాబాద్

■ ఆయురారోగ్య జీవన సూత్రాలందించిన మహోన్నత జీవన విధానం ■ శరీరం, మనస్సును ఒకే సమతౌల్యంలో ఉంచిన జీవన తత్వం ■ ప్రకృతితో సహజీవనం ప్రజలకు అందించిన మార్గదర్శకం ■ మనోనిబ్బందిని జయించగలిగే సామర్థ్యం ఆతని సొంతం ■ శతాబ్దానికంటే ఎక్కువ జీవించే శక్తిని ఇచ్చిన ప్రాణాయామం

శివానంద్ బాబా – ఈ పేరే తనలో ఓ మహోన్నత జీవన విధానాన్ని, ఆయురారోగ్య జీవన సూత్రాలను, ప్రకృతితో అనుసంధానమైన జీవన మార్గాన్ని సూచిస్తుంది. ఆయన జీవితానుభవం అనేక తరం ప్రజలకు మార్గదర్శకంగా నిలిచింది. 128 ఏళ్ల అద్భుతమైన ఆయుర్దాయాన్ని సాధించడంతో పాటు, శరీరాన్ని, మనస్సును ఒకే సమతౌల్యంలో ఉంచిన జీవన తత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు.

**బాల్యం :** విశ్వబాబా అసలు ేఃఎరు విశ్వనాథ్ శర్మ. ఆయన 1896లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సీతాపుర్ జిల్లా వద్ద గల ఓ మారుమూల గ్రామంలో జన్మించారు. కుటుంబం సామాన్య స్థితిగతుల్లో ఉండేది. తండ్రి ఓ గ్రామీణ ఆయుర్వేద వైద్యుడు. ఆయన సొంతంగా ఔషధాలు తయారు చేసుకుని పరిసర గ్రామాలకు వైద్యం అందించేవారు. ఇది శివానంద్ బాబా చిన్ననాటి ఆసక్తికి బలంగా పని చేసింది.

విశ్వబాబా బాల్యంలోనే ప్రకృతికి మక్కువ చూపించే వాడు. చిన్న వయస్సులోనే స్నానానికి చెరువులకు వెళ్లడం, పచ్చికూరలు కలిసిన ఆహారం తీసుకోవడం, పాదయాత్రలు చేయడం అలవాటయినవి. మిగిలిన పిల్లల కన్నా భిన్నంగా, నిశ్శబ్దంగా ఉండే పిల్లవాడిగా ఆయన గుర్తింపు పొందారు. వయస్సు పదకొండు దాటకముందే ఆయన తన తండ్రి నుంచి ఆయుర్వేద మూలికల పట్ల అవగాహన సంపాదించడం మొదలుపెట్టారు. తల్లి ఆయనను నిత్యం సంప్రదాయ పద్ధతుల్లో పెంచింది. ఉదయం బ్రహ్మ ముహూర్తాన లేవడం, గోమూత్రంతో గృహ శుద్ధి, వంటల్లో ఆలే పాకాలు వాడకపోవడం వంటి విషయాలన్నీ ఆయన జీవన విధానంగా మారాయి. పదిహేనేళ్ళ వయస్సుకే ఆయన మాంసాహారం పూర్తిగా వదిలేశారు. పాఠశాలలో చదువుతూ కూడా ఆయన ఆయుర్వేద గ్రంథాలు, పురాణాలు చదివే అలవాటు సంపాదించారు. చిన్నవయస్సులోనే ఆయన మనోనిబ్బందిని జయించగలిగే సామర్థ్యాన్ని సంపాదించారు. ఈ కాలంలో ఆయనకు యోగ గురువు అయిన శివానంద పరమహంసను కలుసుకునే అవకాశం లభించింది. ఆయన నుంచి ధ్యానం, ప్రాణాయామం మొదలైన విద్యలు నేర్చుకున్నారు. ఈ ప్రాథమిక శిక్షణలు విశ్వనాథ్ను విశ్వబాబాగా మారుస్తూ జీవన మార్గాన్ని రూపొందించాయి.

**ఆధ్యాత్మిక ప్రస్థానం:** విశ్వబాబా తన 20వ ఏట హివ ాలయాలకు పయనమయ్యారు. 1920 కాలంలో శివానందాశ్రమంలో ఉండి, పలువురు తపోనిష్ఠుల వద్ద శిక్షణ పొందారు. హిమాలయాల్లో ఆయన జీవితం పూర్తిగా సన్యాస ధోరణిలోకి మారింది. పచ్చికూరలు, చెట్టు కాయలు, తేనె, ద్రవ ఆహారాలతో జీవితం గడిపేవారు. ఏళ్ల తరబడి ధ్యానం, మౌనవ్రతం పాటించారు. అక్కడే ఆయన ప్రకృతి వైద్యాన్ని లోతుగా అర్థం చేసుకున్నారు. రోజూ ఉదయం 3 గంటలకు లేచి, సూర్యోదయానికి ముందు ప్రాణాయామం, యోగాసనాలు చేయడం ఆయన అలవాటయ్యింది. పది సంవత్సరాలపాటు ఆయన పూర్తిగా హిమాలయాల్లోనే గడిపారు. శరీరానికి, మనస్సుకు పూర్తిగా నియంత్రణ కల్పించగలిగారు. ధ్యానం వల్ల ఆయన శరీరం అత్యధిక ప్రాణశక్తితో నిండిపోయింది. ఆయన ఒక స్థిర జీవన మార్గాన్ని ఏర్పరచుకున్నారు:ఉదయం 3:30 లేకు లేచి ధ్యానం,ప్రాణాయామం, సూర్య నమస్కారాలు చేయడం,తేనె, నారింజ, గోధుమ గింజల నీరు తాగడం,మధ్యాహ్నం ఉడికించిన కూరగాయలతో ఆహరం,సాయంత్రం వాకింగ్, మళ్లీ ప్రాణాయామం బీఆయన దినచర్యలో ఒక ముఖ్యభాగం. ఈ జీవన శైలి ఆయనను శతాబ్దానికంటే ఎక్కువ జీవించే శక్తిని ఇచ్చింది. ఆయన జీవితం అన్నీ ప్రకృతి మీద ఆధారపడి ఉండేది.

**ఆరోగ్య రహస్యాలు :** శివానంద్ బాబా ఆరోగ్య రహస్యాలు ఆయన జీవితం మొత్తం వ్యాప్తి చెందాయి. ఆయన అనుసరించిన ఆరోగ్య పద్ధతులు, అనేక మంది వైద్య నిపుణులు, యోగా గురువులు కూడా గౌరవిస్తూ ఉన్నారు. ప్రతి రోజూ ఉదయం 3:30కి లేచి ఆయన ఒక



గంట పాటు మౌనంగా ఉండేవారు. అనంతరం ప్రాణాయామం, సూర్య నమస్కారాలు, ధ్యానం వంటి వాటిని గంటల పాటు నిర్విరామంగా కొనసాగించేవారు.

**ఆహార నియమాలు:** శాకాహార విధానం పాటించారు. రోజూ ఒకే భోజనం లేదా రోజులో రెండు సార్లు మితంగా తినేవారు.ఉదయం తేనె నీరు, గోధుమ గింజల రసం, మజ్జిగ వంటివి తీసుకునేవారు. మధ్యాహ్నం ఉడికించిన కూరగాయలు, ఆకుకూరలు మాత్రమే తీసుకునేవారు. రాత్రి పూర్తిగా తినటం మానేసి, గోరింటాకు, తులసి, అశ్వగంధా వంటి మూలికల టీ తీసుకునేవారు. ప్రాసెస్డ్ ఫుడ్, బాటిల్డ్ డ్రింక్స్, టీ, కాఫీ, మాంసాహారం, మద్యం వంటివి ఆయన జీవనంలో ప్రవేశించలేదు. రోజూ కనీసం నాలుగు గంటల పాటు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేస్తూ ఉండేవారు. ఆయన బోధించిన ధ్యాన విధానాలు విశేష శ్రద్ధ పొందాయి.

**ప్రకృతి శుద్ధి పద్ధతులు:** వారానికి ఒక్కసారైనా నీటితో శరీర శుద్ధి చేసే విధానాన్ని అనుసరించేవారు.పూటకోసారి గోమూత్ర సేవనంతో శరీరంలోకి ప్రవేశించే సూక్ష్మజీవుల నివారణ చేసేవారు.

**మానసిక ఆరోగ్యం:** ఆయన జీవితంలో ఎప్పుడూ కోపం, అసూయ వంటి భావాలు కనిపించలేదు. ప్రతి మనిషి శక్తివంతుడని నమ్మేవారు.

**చెట్లు, వృక్షాలు:** ప్రతి రోజూ కనీసం రెండు గంటలు ప్రకృతిలో గడిపేవారు. చెట్లతో సంభాషణ చేయడం, వాటి చుట్టూ మెదలడం ఆయన మానసిక శక్తికి మూలం.

**పద్మశ్రీ పురస్కారం:** విశ్వబాబా యొక్క జీవితం అంతా తనకోసమే కాదు %–% సమాజ కోసమని నిరూపించబడింది. ఆయుర్వేదం, యోగ విద్య, ప్రకృతి వైద్యం, ధ్యాన చింతన, సాధన జీవితం వంటి అనేక రంగాల్లో ఆయన చేసిన కృషి, ప్రజల జీవితాల్లో మేలుపరిచిన మార్పు దేశవ్యాప్తంగా గుర్తించబడింది. ఆయన వ్యక్తిత్వం సామాన్య ప్రజలపై మాత్రమే కాకుండా, పలువురు ముఖ్యమైన ప్రముఖులపై ప్రభావం చూపింది.

2023లో భారత ప్రభుత్వం విశివానంద్ బాబా గారిని "పద్మశ్రీ" పురస్కారానికి ఎంపిక చేసింది. ఇది ఆయుర్వేదం మరియు సాంప్రదాయ వైద్యంలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గానుగా ఇవ్వబడింది. ఆయన వయస్సు అప్పటికే 127 ఏళ్లు కావడం, ఇంకా ఆరోగ్యంగా జీవించడమే కాదు %–% ప్రజలతో సంప్రదించి ఆరోగ్యానికి మార్గదర్శకంగా ఉండడాన్ని ప్రభుత్వం గమనించింది.

అయనను అభినందించిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విధంగా పేర్కొంది: శివానంద్ బాబా శతాబ్దానికి మించి జీవించి, అనేక తరాల ప్రజలకు ఆరోగ్యపరమైన జీవన మార్గాలను బోధించారు. ఆయుర్వేదం, ప్రకృతి చికిత్సా విధానాలను జీవితంగా మార్చిన వ్యక్తిత్వానికి దేశం ఈ గౌరవాన్ని అర్పిస్తోంది."

రాష్ట్రపతి భవన్లో జరిగిన వేడుకకు విశ్వబాబా వ్యక్తిగతంగా హాజరుకాలేకపోయారు. ఆయన ఆరోగ్యం బాగానే ఉన్నప్పటికీ, వృద్ధాప్యం కారణంగా ప్రయాణించలేకపోయారు. ప్రభుత్వం ఆయన నివాసానికి ప్రత్యేక ప్రతినిధిని పంపి పతకాన్ని, ప్రమాణపత్రాన్ని అందజేసింది. జాతీయ మీడియా సంచలనంగా ఈ వార్తను ప్రసారం చేసింది. 'టైమ్స్ ఆఫ్ ఇండియా', 'హిందుస్తాన్ టైమ్స్', 'ఈనాడు', 'ఆంధ్రజ్యోతి' వంటి పత్రికలు అతివిశిష్ట శీర్షికలతో ఈ ఘనతను వెలుగులోకి తెచ్చాయి. ఈ పురస్కారానంతరం ఆయుర్వేద నేషనల్ బోర్డు, యునానీ మరియు నేచురోపతీ విభాగాలు ఆయన బోధనలను సంకలనం చేసి, ఆన్లైన్ కోర్సులుగా అందించడానికి చర్యలు తీసుకున్నాయి.అమెరికా, యూరప్ దేశాల్లో ఆయనపై డాక్యుమెంటరీలు వచ్చాయి. ఇవన్నీ కలిపి, విశ్వబాబా జీవితం ఒక జీవ స్వరూప గ్రంథంలా మారింది. ఆయన సన్మానాన్ని పద్మశ్రీ మాత్రమే కాదు, 'జీవిత గాథగా' కూడా భారతదేశం గుర్తించింది.

**ఆఖరి రోజులు :** 2025 మార్చి 30న, ఉదయం 4:10 గంటల ప్రాంతంలో విశ్వబాబా తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు ఆ సమయానికి 128 ఏళ్లు. ఈ వార్త దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, విదేశాల్లోనూ దుఃఖాన్ని కలిగించింది. అంతటి విశిష్టమైన జీవన యోధుడు ఇక లేరనే వార్త సమాజాన్ని లోతుగా కలచివేసింది.

శివానంద్ బాబా గారు తన చివరి రోజుల్లోనూ పూర్తిగా మంచానికి పరిమితం కాలేదు. మరణానికి మునుపటి వారం వరకూ ఆయన సాధారణ జీవనచర్యను కొనసాగించారు.

చివరి రెండు రోజుల్లో ఆయన అలసటను కలిగించినట్టు శిష్యులకు తెలుపారు. "నా శరీరం నెమ్మదిగా విరమించుకుంటోంది. కానీ నా ప్రాణం మాత్రం ఆనందంగా ఉంది," అని పేర్కొన్నట్లు విశ్వబాబా ప్రధాన శిష్యుడు స్వామి విక్రమానంద తెలిపారు.ఆయన మరణానంతరం, శరీర పరీక్ష చేసిన వైద్య నిపుణులు ఒక విశేషాన్ని వెల్లడించారు: "ఆయన శరీరంలోని ప్రధాన అవయవాలు %–% గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు %–% వృద్ధాప్యానికి అనుగుణంగా మాంద్యంగా ఉన్నప్పటికీ, అలాంటి స్థితిలో 128 ఏళ్లు జీవించగల శక్తి అసాధారణం."

శివానంద్ బాబా మరణ వార్త వెలువడగానే రాష్ట్రపతి, ప్రధాని, ముఖ్యమంత్రులు సహా అనేక ప్రముఖులు ట్విట్టర్, మీడియా ద్వారా తమ దుఃఖాన్ని తెలియజేశారు.

'శివానంద్ బాబా జీవితం భారతీయ సంస్కృతి, ఆరోగ్య సంప్రదాయాలకు ప్రతిరూపం. ఆయనే జీవ యోగి. ఆయన మరణం వ్యక్తిగతంగా నా మనసును కలిచివేసింది" అని ప్రధాని మోడి స్పందించారు.

శివానంద్ బాబా గారి జీవితం ఓ అద్భుత అధ్యాయం. ఒక శతాబ్దానికిపైగా ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం, ధ్యానం, యోగం వంటి సనాతన పద్ధతులకు జీవన మూర్తిగా నిలిచిన ఆయన, మానవాళికి ఆయురారోగ్యానికి మార్గదర్శకుడయ్యారు. ఈ ప్రయాణంలో ఆయన ఒక చిన్న గ్రామం నుంచి ప్రారంభమై, పద్మశ్రీ గౌరవం పొందేంతవరకు ఎదగడం, ప్రపంచంలో అతిపెద్ద వయస్సు కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందడం గొప్ప విశేషం.విశ్వబాబా మరణం ఆయన జీవితం ముగిసిందన్న భావనను కలిగించదు. ఎందుకంటే ఆయన భావాలు, బోధనలు, ఆరోగ్య పద్ధతులు, నైతిక విలువలు ఈనాటి యువత, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఆయన ఆశ్రమం, ధ్యాన కేంద్రాలు, ఆరోగ్య పాఠశాలలు ఈ లక్ష్యాన్ని ముందుకు

# ప్రపంచ సామాజిక సంక్షోభం: కొత్త విధానం ఆవశ్యకం




జనక మోహన రావు దుంగ
8247045230

■ 'ప్రపంచ సామాజిక నివేదిక - 2025' ని విడుదల చేసిన ఐరాస ■ పెరుగుతున్న అసమానత, ఉద్యోగ అభద్రత పెరుగుతున్నాయని హెచ్చరిక ■ ఆదాయం, ఉపాధి, సంస్థాగత విశ్వాసంలో పెరుగుతున్న అసమానతలు ■ సామాజిక ఒప్పందాలు పునర్నిర్మించడానికి తక్షణ విధాన సంస్కరణలు అవసరం ■ ప్రపంచ జనాభాలో సగానికి పైగా తమ ప్రభుత్వాలపై తక్కువ నమ్మకం

ఐక్యరాజ్యసమితి ఆర్థిక సామాజిక వ్యవహారాల విభాగం, ఐక్యరాజ్యసమితి విశ్వ విద్యాలయ ప్రపంచ అభివృద్ధి ఆర్థిక పరిశోధనా సంస్థతో కలిసి ' ప్రపంచ సామాజిక నివేదిక – 2025' ని విడుదల చేసింది. పెరుగుతున్న అసమానత, ఉద్యోగ అభద్రత, సామాజిక అపనమ్మకం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ముందుకు తీసుకెళ్లడానికి సమానత్వం, భద్రత, సంఘీభావంపై దృష్టి సారించిన పునరుద్ధరించిన ప్రపంచ విధాన ఎజెండా నివేదిక ప్రతిపాదించింది. కీలక ప్రపంచ సామాజిక అభివృద్ధి ధోరణులు నివేదిక చూపింది. ఆదాయం, ఉపాధి, సంస్థాగత విశ్వాసంలో పెరుగుతున్న అసమానతలు నివేదిక నొక్కిచెప్పింది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల వైపు ప్రపంచ ప్రయత్నాలు తిరిగి సమలేఖనం చేయడానికి వ్యూహాలు ప్రతిపాదించింది. ఈ నివేదిక సమాజాలు బెదిరిస్తున్న ధోరణులు వెల్లడించింది. తక్షణ నిర్ణయాత్మక విధాన చర్యలు తీసుకోవాలని నివేదిక పిలుపునిచ్చింది. సామాజిక ఒప్పందాలు పునర్నిర్మించడానికి, జీవనోపాధి మెరుగుపరచడానికి, ప్రపంచవ్యాప్తంగా విశ్వాసం సంఘీభావం పునరుద్ధరించడానికి తక్షణ విధాన సంస్కరణలు అవసరమని తెలిపింది.

**ప్రపంచం ఎదుర్కొంటున్న కీలక సంక్షోభాలు:**

ప్రపంచం ఇప్పుడు బహుళ సంక్షోభాల యుగంలో ఉంది. అనేక సవాళ్లు ఒకేసారి సంభవిస్తున్నాయి. ఇవి సమాజాలను అస్థిరపరుస్తున్నాయి. ఆర్థిక అభద్రత అధికంగా ఉంది. అసమానతలు స్థిరంగా కొనసాగుతున్నాయి. సమాజంలో పరస్పర నమ్మకం తగ్గింది. సామాజిక విచ్ఛిన్నం పెరుగుతోంది. ప్రపంచంలో 60% మంది ఆర్థిక అభద్రత ఎదుర్కొంటున్నారు. వారి ఆర్థిక భవిష్యత్తుపై వారికి నమ్మకం లేదు. 69 కోట్లకు పైగా ప్రజలు ఇంకా తీవ్ర పేదరికంలో జీవిస్తున్నారు. వారి రోజువారీ అవసరాలు తీరడం కూడా కష్టంగా ఉంది. అన్ని దేశాలలో మూడింట రెండు వంతులలో ఆదాయ అసమానతలు పెరుగుతున్నాయి. సంపన్నులు మరింత ధనవంతులు అవుతుంటే పేదలు వెనుకబడిపోతున్నారు. ప్రపంచ జనాభాలో 95% కంటే ధనవంతులైన 1% మంది ఎక్కువ సంపద కలిగి ఉన్నారు. సంపద కేంద్రీకరణ తీవ్ర స్థాయిలో ఉంది. ప్రపంచ జనాభాలో సగానికి పైగా తమ ప్రభుత్వాలపై తక్కువ నమ్మకం కలిగి ఉన్నారు. ఇది పాలన పట్ల అసంతృప్తి సూచిస్తుంది. 2024లో ప్రతి ఐదుగురిలో ఒకరు వాతావరణ వైపరీత్యాలు ఎదుర్కొన్నారు. ఇది పర్యావరణ సంక్షోభ తీవ్రత తెలియజేస్తుంది. ప్రతి ఏడుగురిలో ఒకరు సంఘర్షణ ప్రభావిత ప్రాంతాలలో నివసిస్తున్నారు. ఇది వారి జీవితాలు అభివృద్ధి తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఉపాధి జీవనోపాధి అభద్రత స్థితి గత మూడు దశాబ్దాలలో ప్రపంచం పేద రికం తగ్గించడంలో కొంత పురోగతి సాధించింది. ఇది సమిష్టి ప్రయ త్నాలు సానుకూల ఫలితాలు ఇస్తాయని నిరూపించింది. అయితే ఈ పురోగతి అందరికీ సమానంగా అందలేదు. చాలా మంది ప్రజలు ఇంకా పేదరికం అంచున జీవిస్తున్నారు. ఆర్థిక అభద్రత విస్తృతంగా వ్యాపించింది. అనేకమందికి స్థిరమైన ఉద్యోగాలు లేవు. తగినంత ఆదాయం సంపాదించడంలో వారు కష్టపడుతున్నారు. లెక్కలేనన్ని కుటుంబాలు ఒక చిన్న ఆపద వస్తే పేదరికంలో కూరుకుపోయే స్థితిలో ఉన్నారు. ఆఫ్రికా, దక్షిణాసియా వంటి ప్రాంతాలలో అనధికారిక అభద్రత ఉద్యోగాలు ఎక్కువగా ఉన్నాయి. ఉద్యోగ అస్థిరత ఆదాయంలో అస్థిరతకు దారితీస్తుంది. ఇది బలహీనమైన సామాజిక రక్షణ కల్పిస్తుంది. బలహీనమైన ఉపాధి అవకాశాలు దుర్బలమైన పని పరిస్థితులు ఉద్యోగ అభద్రతను మరింత పెంచుతున్నాయి. సంస్థలపై తగ్గుతున్న నమ్మకం సామాజిక విచ్ఛిన్నం ప్రభుత్వాలు రాజకీయ సంస్థలు ఇతర ప్రజా సంస్థల పట్ల ప్రజలలో నమ్మకం తగ్గింది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలకు సుపరిపాలనకు ముప్పు కలిగిస్తుంది. తప్పుడు సమాచారం వదంతులు వేగంగా వ్యాప్తి చెందడం, డిజిటల్ అంతరాలు ఏర్పడటం, పాలనా వైఫల్యాలు ఈ అపనమ్మకాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. నకిలీ వార్తలు, ఆన్లైన్ ధ్రువణత, సామాజిక సంధానాన్ని దెబ్బతీస్తున్నాయి. నమ్మక స్థాయిలు వివిధ వర్గాల మధ్య కూడా తగ్గుతున్నాయి. ఇది సమాజంలో సమైక్యత లోపాన్ని సూచిస్తుంది. ప్రస్తుత స్థితి పట్ల నిరాశ అపనమ్మకం పెంచుతోంది. ప్రపంచ సంఘీభావ పునాదులు బలహీనపరుస్తోంది.

**కొత్త విధాన ఏకాభిప్రాయం – మూడు ఆధార సూత్రాలు:**

**సమానత్వం:** ప్రతి ఒక్కరు వారి అవసరాలు బట్టి అవకాశాలు పొందడం నిర్ధారిస్తుంది. సామాజిక చలనశీలత పెంపొందించడం, విద్య ఆరోగ్యం వంటి ప్రాథమిక సేవల అందుబాటులో ఉన్న అంతరాలు తగ్గించడం సమానత్వం లక్ష్యం. వివక్షకు గురిచేయబడిన వర్గాలు అనగా లింగం జాతి మతం వైకల్యం ఆధారంగా వివక్షత తొలగించి వారిని సమాజంలో సంపూర్ణంగా చేర్చడం దీనిలో అంతర్భాగం. ప్రగతిశీల పన్ను విధానాలు సంపద పంపిణీ మెరుగుపరచడం విద్య ఆరోగ్యం అందరికీ అందుబాటులో ఉంచడం ద్వారా ఇది సాధ్యం అవుతుంది. సామాజిక న్యాయం అందరికీ గౌరవప్రదమైన జీవితం అందించడం దీని అంతిమ లక్ష్యం.

**అందరికీ ఆర్థిక భద్రత:** నిరుద్యోగ భృతి, అనారోగ్య సెలవులు, పెన్షన్ పథకాలు ఇతర సామాజిక సహాయ కార్యక్రమాలు దీనిలో భాగంగా ఉంటాయి. శ్రామిక మార్కెట్లలో అనిశ్చితి తగ్గించడానికి కార్మికులకు సరైన వేతనాలు మంచి పని పరిస్థితులు నిర్ధారించడానికి విధానాలు రూపొందించడం ముఖ్యం. గౌరవప్రదమైన సురక్షితమైన ఉద్యోగాలు కల్పించడం ప్రజలు భయం లేకుండా జీవించడానికి వారి భవిష్యత్తు ప్లాన్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

**సంఘీభావం:** సంస్థలపై విశ్వాసం తిరిగి నిర్మించడం దీనికి కీలకం. వివిధ సామాజిక సమూహాలు తరగతుల మధ్య వారధి నిర్మించాలి. ఉమ్మడి లక్ష్యాలు సాధన అందరూ కలిసి పనిచేయాలి. బలహీన వర్గాల వారికి మద్దతు ఇవ్వడం సామాజిక బాధ్యత ప్రోత్సహించడం ముఖ్యమైనవి. నిర్ణయ ప్రక్రియలలో పౌరులు ముఖ్యంగా అట్టడుగు వర్గాల వారు భాగస్వామ్యం పెంచడం వారి గొంతులు వినడం సంఘీభావం బలోపేతం చేస్తుంది.

**ముందుకు సాగడానికి విధానాలు:** విద్య ఆరోగ్యం మంచి పనిలో భారీగా పెట్టుబడి పెట్టాలి. ఇది మానవ మూలధనం అభివృద్ధి చేస్తుంది. సమాన అవకాశాలు కల్పిస్తుంది. ప్రగతిశీల పునఃపంపిణీ పన్ను విధానం అమలు చేయాలి. ఆదాయ సంపద అసమానతలు తగ్గించడానికి ధనిక వర్గాలు పెద్ద సంస్థలపై పన్ను రేట్లు పెంచాలి. పన్ను ఎగవేత అరికట్టాలి. పన్ను వ్యవస్థ పారదర్శకంగా సమర్థవంతంగా మార్చాలి. సేకరించిన నిధులు ప్రజా సేవలపై పెట్టుబడులు పెట్టాలి. అందరికీ ఆరోగ్య సంరక్షణ, పెన్షన్లు, నిరుద్యోగ భృతి ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాలు అందించే సార్వత్రిక సామాజిక రక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేయాలి బలోపేతం చేయాలి. ఇది ఆర్థిక అభద్రత తగ్గిస్తుంది. ప్రజలను దారిద్ర్యంలోకి జారిపోకుండా రక్షిస్తుంది. సంక్షోభ సమయాల్లో వీరికి అండగా నిలుస్తుంది. నాణ్యమైన అందుబాటులో ఉండే విద్య ఆరోగ్యం ఇతర ప్రాథమిక సేవలపై ప్రభుత్వ పెట్టుబడులు గణనీయంగా పెంచాలి. ఇది సమాన అవకాశాలు పెంపొందిస్తుంది. మానవ మూలధనం అభివృద్ధి చేస్తుంది. డిజిటల్ మౌలిక సదుపాయాలు డిజిటల్ నైపుణ్యాలపై పెట్టుబడులు పెట్టడం కూడా ముఖ్యం. అందరూ డిజిటల్ ప్రపంచంలో భాగస్వాములు కావడానికి ఇది సహాయపడుతుంది. కనీస వేతనాలు పెంచడం, సురక్షితమైన పని పరిస్థితులు నిర్ధారించడం, కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు గౌరవించడం, ఇతర కార్మికుల హక్కులు రక్షించడం వంటి చర్యలు తీసుకోవాలి. సాంకేతిక మార్పులు శ్రామిక మార్కెట్లో వస్తున్న మార్పుల నేపథ్యంలో ఉద్యోగాలు కోల్పోతున్న మారవలసిన కార్మికులకు తిరిగి శిక్షణ ఇవ్వడం నైపుణ్యాలు పెంపొందించడం కోసం కార్యక్రమాలు రూపొందించాలి. బలహీనమైన ఉపాధి దుర్బలమైన పని పరిస్థితులు తగ్గించాలి. సంస్థలు సమ్మిళితంగా, పారదర్శకంగా, జవాబుదారీగా మార్చాలి. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత జవాబుదారీతనం పెంచాలి. అవినీతి అరికట్టడానికి బలమైన చట్టాలు సంస్థలు ఏర్పాటు చేయాలి. ఇది ప్రజలలో నమ్మకం పెంచుతుంది. విధాన రూపకల్పన అమలులో పౌరులు, పౌర సమాజ సంస్థలు ఇతర వాటాదారులు చేర్చడానికి యంత్రాంగాలు ఏర్పాటు చేయాలి. ప్రజాభిప్రాయం గౌరవించడం విభిన్న గొంతులు వినడం ముఖ్యం. ఇది విధానాలు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండేలా చేస్తుంది.మార్కెట్లలో ఏకస్వామ్యాలు నియంత్రించడం, పోటీ ప్రోత్సహించడం, ఆర్థిక అధికారం కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా నిరోధించడం కోసం బలమైన నియంత్రణ విధానాలు అమలు చేయాలి. ఇది ఆర్థిక అసమానతలు తగ్గించడంలో సహాయపడుతుంది. వాతావరణ మార్పు, మహమ్మారులు, ఆర్థిక సంక్షోభాలు, అసమానతలు వంటి ప్రపంచ సవాళ్లు ఎదుర్కోవడానికి దేశాల మధ్య సహకారం సమన్వయం బలోపేతం చేయాలి. ఐక్య కార్యాచరణ నడిపించడానికి రాబోయే ప్రపంచ సామాజిక అభివృద్ధి శిఖరాగ్ర సమావేశం 2025 వంటి వేదికలు ఉపయోగించాలి. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక సహాయం, రుణ ఉపశమనం, సాంకేతిక పరిజ్ఞానం బదిలీ చేయడం ద్వారా మద్దతు ఇవ్వాలి. ఇది ప్రపంచవ్యాప్త సంఘీభావాన్ని పెంపొందిస్తుంది. పర్యావరణపరంగా స్థిరమైన అభివృద్ధి నమూనాలు ప్రోత్సహించాలి. వాతావరణ మార్పులు పర్యావరణ క్షీణత ప్రతికూల ప్రభావాల నుండి బలహీన వర్గాల వారిని రక్షించాలి. పర్యావరణ న్యాయం ప్రోత్సహించడం సహజ వనరులు పరిరక్షణ దీనిలో భాగంగా ఉంటుంది. పర్యావరణ సవాళ్లు పేదరికం అసమానతలు ఎలా పెంచుతాయో గుర్తించి వాటిని పరిష్కరించాలి.

# బిజినెస్

## లాభాల్లో ముగిసిన సూచీలు..

### సెన్సెక్స్ 294 పాయిట్లు, నిఫ్టీ 114 పాయింట్లు చొప్పున లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో మగిశాయి. విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, అంతర్జాతీయంగా వాణిజ్య ఘర్షణలు తగ్గుముఖం పట్టిన వేళ మన సూచీలు రాణించాయి. భారత్–అమెరికా మధ్య కూడా త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరొచ్చన్న అంచనాలు కూడా ఇందుకు తోడయ్యాయి. అంతర్జాతీయ విపణిలో క్రూడాయిల్ సరఫరాను పెంచేందుకు ఒపెక్ం దేశాలు నిర్ణయించడంతో చమురు ధరలు భారీగా తగ్గాయి. ఇది కూడా సెంటిమెంట్‌ను బలపరిచింది. అదానీ గ్రూప్ షేర్లతో పాటు ఎంపిక చేసిన బ్యాంక్, ఆటో షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది.
సెన్సెక్స్ ఉదయం 80,661.62 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,501.99) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,049.03 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 294.85 పాయింట్ల లాభంతో 80,796.84 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 114 పాయింట్ల లాభంతో 24,461.15 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.27గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎటర్నల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభాల్లో మ–ంగిశాయి. కోటక్ మహీంద్రా, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 60 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర 3,318 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




## మళ్లీ పెరిగిన బంగారం ధర



దేశంలో బంగారం ధర పెరగ్గా, సిల్వర్ రేట్ స్వల్పంగా తగ్గింది. 10 గ్రాముల బంగారం ధర రూ.96,500ఉండగా, సోమవారం నాటికి రూ.60 పెరిగి రూ.96,560కు చేరుకుంది. ఆదివారం కిలో వెండి ధర రూ.95,996 ఉండగా, సోమవారం నాటికి రూ.96 తగ్గి రూ.95,900కు చేరుకుంది.
హైదరాబాద్లో పది గ్రాముల బంగారం ధర రూ.96,560గా ఉంది. కిలో వెండి ధర రూ.95,900గా ఉంది.
విజయవాడలో పది గ్రాముల పసిడి ధర రూ.96,560గా ఉంది. కిలో వెండి ధర రూ.95,900గా ఉంది.
విశాఖపట్నంలో 10 గ్రాముల పుత్తడి ధర రూ.96,560గా ఉంది. కిలో వెండి ధర రూ.95,900గా ఉంది.
ప్రొద్దుటూరులో 10 గ్రాముల పసిడి ధర రూ.96,560గా ఉంది. కిలో వెండి ధర రూ.95,900గా ఉంది.
గమనిక : పైన పేర్కొన్న ధరలు ఉదయం మార్కెట్ ప్రారంభంలో ఉన్నవి మాత్రమే. ఈ గోల్డ్, సిల్వర్ రేట్లు మారుతూ ఉంటాయి. గమనించగలరు. అంతర్జాతీయ మార్కెట్లోనూ గోల్డ్ రేట్లు పెరిగాయి. ఆదివారం ఔన్స్ గోల్డ్ ధర 3,241 డాలర్లు ఉండగా, సోమవారం నాటికి 13 డాలర్లు పెరిగి 3,241 డాలర్లుకు చేరుకుంది. ప్రస్తుతం ఔన్స్ సిల్వర్ ధర 32.15 డాలర్లుగా ఉంది.
**పెట్రోల్, డీజిల్ ధరలు +** తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి. హైదరాబాద్లో లీటర్ పెట్రోల్ ధర రూ.107.45గా ఉంది. డీజిల్ ధర రూ.95.63గా ఉంది. విశాఖపట్నంలో లీటర్ పెట్రోల్ ధర రూ.108.27గా ఉంది. డీజిల్ ధర రూ.96.16గా ఉంది. దిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.94.76గా ఉంటే, డీజిల్ ధర రూ.87.66గా ఉంది.

## బంగారంపై ఆర్బీఐ మోజు

### 6 నెలల్లో 25 టన్నుల కొనుగోలు



ముంబయి: భారతీయ రిజర్వ్ బ్యాంక్ పసిడి నిల్వలను భారీగా పెంచుకుంటోంది. ఇతర దేశాల్లోని కేంద్ర బ్యాంకుల మాదిరిగానే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ఎప్పటికప్పుడు పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. 2024–25 ఆర్థిక సంవత్సరం రెండో అర్ధభాగంలో 25 టన్నుల పసిడిని కొనుగోలు చేసింది. పసిడి ధరలు రికార్డు స్థాయిలో దూసుకెళ్తున్న వేళ ఇంత పెద్ద మొత్తంలో పుత్తడిని ఆర్బీఐ కొనుగోలు చేయడం గమనార్హం. ఈ మేరకు అధికారిక గణాంకాలను తాజాగా విడుదల చేసింది.
2024 సెప్టెంబర్ నాటికి ఆర్బీఐ వద్ద 854.73 మెట్రిక్ టన్నుల బంగారం నిల్వలు ఉండగా.. ఆ మొత్తం 879.59 టన్నులకు పెరిగింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 57 టన్నుల పసిడిని ఆర్బీఐ కొనుగోలు చేసింది. ఓ వైపు పసిడి ధరలు 30 శాతానికి పైగా పెరిగిన వేళ.. ఈ స్థాయిలో పసిడిని కొనుగోలు చేయడం విశేషం. గడిచిన ఏడేళ్లలో ఈ స్థాయిలో పుత్తడి కొనుగోలు చేయడమూ ఇదే తొలిసారి. ఆర్బీఐ వద్ద ఉన్న మొత్తం పసిడి నిల్వల్లో స్థానికంగా 511.99 టన్నులు నిల్వ చేయగా.. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ వద్ద 348.62 టన్నులు, గోల్డ్ డిపాజిట్ల రూపంలో 18.98 టన్నులు ఉన్నాయి.
గత ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ భాగంలో ఇంగ్లాండ్ నుంచి భారీఎత్తున బంగారం నిల్వలను ఆర్బీఐ భారత్కు తరలించింది. దాదాపు 100 టన్నుల పసిడిని దేశీయ ఖజానాలో చేర్చింది. 2024 మార్చి 31 నాటికి 408 టన్నులుగా ఉన్న నిల్వలు.. సెప్టెంబర్ 30 నాటికి 510.46 టన్నులకు చేరాయి. 1991 తర్వాత ఈ స్థాయిలో బంగారాన్ని తరలించడం ఇదే తొలిసారి. అప్పట్లో ఆర్థిక సంక్షోభం కారణంగా భారత్ పెద్దఎత్తున పసిడి నిల్వలను తనఖా పెట్టాల్సి వచ్చింది. ఇటీవల కాలంలో భౌగోళిక ఉద్రిక్తలు పెరుగుతున్న వేళ మళ్లీ అదే స్థాయిలో పసిడిని తరలించింది. భారత్ దగ్గర ఉన్న మొత్తం విదేశీ మారకపు నిల్వలల్లో బంగారం వాటా 11.70 శాతానికి చేరింది. ఆరు నెలల క్రితం ఈ మొత్తం 9.32 శాతంగా ఉంది.

## యూపీఐ యూజర్లకు అలర్ట్

### జూన్ 16 నుంచి కొత్త రూల్

### యుపిఐ చెల్లింపులు మరింత వేగంగా మారబోతున్నాయి




డిజిటల్ పేమెంట్స్ చెల్లింపుల స్వరూపాన్నే మార్చేసింది. ఫోన్ పే, గూగుల్ పే వంటి పేమెంట్ యాప్స్ తో కోట్లాది రూపాయల ట్రాన్సాక్షన్స్ జరుగుతు న్నాయి. యూజర్లకు సేవలు మరింత చేరువ చేసేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చర్యలు చేపట్టింది. జూన్ 16 నుంచి కొత్త రూల్ ను అమలు చేయబోతోంది.
యుపిఐ చెల్లింపులు మరింత వేగంగా మారబోతున్నాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ సేవను వేగవంతంగా, మెరుగ్గా చేయడానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఒక ప్రత్యేక మార్పును చేసింది. లావాదేవీ స్టేటస్ తనిఖీ చేయడానికి, చెల్లింపు చేయడానికి రెస్పాన్స్ టైమ్ ప్రస్తుత 30 సెకన్ల నుంచి కేవలం 15 సెకన్లకు తగ్గించబడుతుంది. ఈ మార్పు యుపిఐ ద్వారా డబ్బు పంపడం, స్వీకరించడం ప్రక్రియను వినియోగదారులకు చాలా వేగంగా, మరింత సమర్థవంతంగా చేస్తుందని భావిస్తున్నారు. ఏప్రిల్ 26న జారీ చేసిన సర్క్యులర్లో, జూన్ 16, 2025 నుంచి కొత్త ప్రాసెసింగ్ నియమాలను అమలు చేయాలని ఎన్ పి సిఐ అన్ని బ్యాంకులు, చెల్లింపు యాప్లను ఆదేశించింది. యుపిఐ ప్రతి నెలా దాదాపు రూ.25 లక్షల కోట్ల విలువైన డిజిటల్ లావాదేవీలను ప్రాసెస్ చేస్తుంది. ఈ వృద్ధికి అనుగుణంగా, వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడానికి, కొత్త ప్రతిస్పందన సమయానికి అనుగుణంగా వారి వ్యవస్థలను నవీకరించమని ఎన్ పి సిఐ బ్యాంకులు, చెల్లింపు సేవా ప్రదాతలను కోరింది.

## లైట్ హౌస్ ఫండ్స్ తో చేతులు కలిపిన కల్కి ఫ్యాషన్

భారతదేశంలోని అకేషన్ వేర్ మరియు బ్రైడల్ కోచర్ రంగంలో అగ్రగామిగా ఉన్న కల్కి ఫ్యాషన్, లైట్హౌస్ ఫండ్స్తో వ్యూహాత్మక పెట్టుబడి భాగస్వామ్యాన్ని కుదుర్చుకుందిఇది బ్రాండ్ విస్తరణలో ఒక పెద్ద ముందడుగును సూచిస్తుంది. కీలకమైన మెట్రోపాలిటన్ మార్కెట్లలో ఇప్పటికే ఎనిమిది ఫ్లాగ్షిప్ స్టోర్లు ఆధిపత్యం చెలాయించడంతో, ఆధునిక క్లయింట్ల కోసం సమకాలీన భారతీయ సిల్హౌట్లకు కల్కి ఫ్యాషన్ ఒక ఉత్తమ గమ్యస్థానంగా స్థిరపడింది. వినియోగదారుల బ్రాండ్లను ఇంటి పేర్లుగా మార్చడానికి ప్రసిద్ధి చెందిన లైట్హౌస్ ఫండ్స్తో ఈ భాగస్వామ్యం మూలధన ఇంజెక్షన్ కంటే ఎక్కువ ప్రాతినిధ్యం వహిస్తుందిబీ ఇది కల్కి ఫ్యాషన్ను ప్రపంచ వేదికపైకి ఎత్తడానికి ఏర్పాటు చేయబడిన ఒక కూటమి.
కల్కి ఫ్యాషన్ డిజైన్ సంతకం ఈ బ్రాండ్ను




ప్రీమియం ఇండియన్ అకేషన్ వేర్లో ఒక ఖచ్చితమైన స్వరంగా నిలిపింది. దీని పోర్ట్ఫోలియో బ్రైడల్ కోచర్, ఫెస్టివ్ కలెక్షన్స్ మరియు పురుషుల దుస్తులను విస్తరించి, భౌతిక మరియు డిజిటల్ టచ్పాయింట్లలో ఉన్నతమైన రిటైల్ అనుభవం ద్వారా అందించబడుతుంది. బలమైన %ఈ2జ% ప్లాట్ఫామ్తో ఇప్పుడు వ్యాపార పరిమాణంలో 35% వాటాను అందిస్తోంది, ఫ్యాషన్ వర్చువల్ కన్సల్టేషన్లు, ప్రిడిక్టివ్ స్టైలింగ్ టెక్ మరియు అనుకూలమైన డెలివరీ ద్వారా జాతి దుస్తుల వాణిజ్యాన్ని వెలుగులోకి తెచ్చింది.
ఈ మూలధన ఇన్ఫ్యూషన్ కల్కి ఫ్యాషన్ రిటైల్ విస్తరణను వేగవంతం చేస్తుంది, ఇంకా ఉపయోగించబడని దేశీయ మార్కెట్లలో మరియు సమకాలీన భారతీయ సందర్భోచిత దుస్తులకు డిమాండ్ పెరుగుతున్న అంతర్జాతీయ ఫ్యాషన్ రాజధానులలో కొత్త అనుభవపూర్వక దుకాణాలను స్థాపించే ప్రణాళికలతో. ఇది వ్యక్తిగతీకరణ సాంకేతికతలు మరియు ఘర్షణ లేని ఓమ్నిఛానల్ ప్రయాణాల ద్వారా కల్కి ఫ్యాషన్ యొక్క డిజిటల్ నిర్మాణాన్ని కూడా మారు–స్తుంది – రాబోయే వివాహ సీజన్కు సరిగ్గా సమయానికి చేరుకోవడం మరియు ప్లాట్ఫారమ్లలో ఆరోగ్యకరమైన షాపింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తుంది.

## అల్ట్రా-మోడరన్ లాజిస్టిక్స్ పార్క్ ప్రారంభించిన సేఫెక్స్‌ప్రెస్

విజయవాడ, 5 మే 2025: భారతదేశంలోని ప్రముఖ సరఫరా చైన్ మరియు లాజిస్టిక్స్ కంపెనీ అయిన సేఫెక్స్‌ప్రెస్ , ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో తమ అత్యాధునిక లాజిస్టిక్స్ పార్క్‌ను ప్రారంభించింది. వ్యూహాత్మకంగా చెన్నై – కోల్‌కతా %చీు%-16, సవరగూడెం, గన్నవరం మండలం, కృష్ణా, విజయవాడలో ఉన్న ఈ సౌకర్యం, ఈ ప్రాంతంలో లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది. సేఫెక్స్‌ప్రెస్ నుండి సీనియర్ ఉన్నతాధికారులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.



ఇది వస్త్రాలు, వ్యవసాయ–ప్రాసెసింగ్, ఆటోమొబైల్ బాడీ బిల్డింగ్ మరియు ఫార్మాస్యూటికల్స్ వంటి విభిన్న పరిశ్రమలకు ప్రసిద్ధి చెందింది. అద్భుతమైన రవాణా కనెక్టివిటీ, వ్యవసాయ ప్రాంతాలకు సమీపంలో ఉండటం వల్ల నగరం ప్రయో జనం పొందుతుంది. అభివృద్ధి చెందుతున్న ఐటి , నిర్మాణ పరిశ్రమలు కూడా నగరం యొక్క వేగవంతమైన ఆర్థిక వృద్ధికి , పట్టణ అభివృద్ధికి దోహదపడుతున్నాయి.
ఈ సౌకర్యం ఆధునిక అగ్నిమాపక వ్యవస్థలు మరియు అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి శిక్షణ పొందిన సిబ్బందిని కలిగి ఉంది. ఈ సౌకర్యం వద్ద క్రమబద్ధీకరించబడిన కార్యకలాపాలు ఆంధ్రప్రదేశ్ నుండి పలు గమ్యస్థానాలకు వేగవంతమైన రవాణా సమయాలను నిర్ధారిస్తాయి.

## సి ఎం ఎఫ్ ఫోన్ 2 ప్రొ వచ్చేసింది

సి ఎం ఎఫ్ అనేది లండన్ ఆధారిత టెక్నాలజీ సంస్థ అయిన నథింగ్ యొక్క ఒక సబ్ బ్రాండ్. అది ఈరోజు సి ఎం ఎఫ్ ఫోన్ 2 ప్రొ యొక్క అమ్మకాలను ఫ్లిప్కార్ట్, ఫ్లిప్కార్ట్ మినిట్స్, విజయ్ సేల్స్, క్రోమా మరియు ఇండియా లో ఉన్న ఇతర రిటైల్ స్టోర్స్ లో మే 5 మధ్యాహ్నం 12 నుంచి అందుబాటులో ఉంటుంది. ప్రత్యేక పరిచయ ధర కింద మొదటి రోజు ఫోన్ 2 ప్రొ 16,999( అన్ని ఆఫర్స్ తో) రూపాయల కనీస ధర కి అందుబాటులో ఉంటుంది.నథింగ్ యొక్క సి ఎం ఎఫ్ ఫోన్ 2 ప్రొ ని గ్లోబల్ గా ఏప్రిల్ 28, 2025 న లాంచ్ చేసింది. అది విభాగంలో మెరుగైన మూడు కెమెరా లతొ కలిగిన వ్యవస్థ తో మరియు అద్భుతంగా తయారు చేసిన డిస్ప్లే తో ప్రీమియం డిజైన్ తో అందుబాటులో ఉంటుంది. సి ఎం ఎఫ్ ఫోన్ 2 ప్రొ అనేది ఒక మంచి రోజువారీ స్మార్ట్ఫోన్. నథింగ్ అనేది ముందు ఎన్నడూ డిజైన్ చేయని ఒక సన్నని మరియు తక్కువ బరువు ఉన్న స్మార్ట్ఫోన్. అది 7.8 ఎంఎం పొడవు మరియు185 జి బరువు ఉంటుంది. సి ఎం ఎఫ్ ఫోన్ 2 ప్రొ అనేది అసలు బరువు ఉండదు. అది సి ఎం ఎఫ్ ఫోన్ 1 కన్నా 5% బరువు తక్కువ ఉంటుంది. అది అద్భుతమైన శరీరం తో మరియు చుట్టూ అల్యూమినియం కెమెరా తో వస్తుంది. అది మొదటి తరం డిజైన్ నుంచి వచ్చింది. అది అధికారిక నథింగ్ అనుభవం కోసం మొదటి తరం డిజైన్ ని కలిగి ఉంటుంది. అది దాని వెనక క్రాఫ్ట్ ని డిజైన్ చేస్తుంది. మెరుగైన నీటి మన్నిక ని ఐ పి 54- సి ఎం ఎఫ్ ఫోన్ 1 తో ఐ పి 52



కన్నా పెంచుతుంది.
ఇప్పుడు దాని 6 వ తరం లో కొత్త అప్డేట్ చేయబడ్డ మీడియా డిమెన్సిటీ 7300 ప్రొ 5 జి ప్రోసెసర్ ప్యాక్ లను 8- కోర్ సి పి యు లతొ పాటు 2.5 %+ఎఓ% వేగాన్ని కలిగి ఉంటుంది మరియు అది ఎక్కువగా పని చేసే వారి అవసరాలను తీర్చే విధంగా లైవ్ లో సిద్దంగా ఉంటుంది. మెరుగైన పని తీరు కోసం ఇది సి ఎం ఎఫ్ ఫోన్ 1 తో పోలిస్తే 10% వేగవంతమైన ప్రోసెసింగ్ ని మరియు 5% మెరుగైన గ్రాఫిక్స్ ని అందిస్తుంది.

## యాత్రికుల కోసం డెర్మీ కూల్ ప్రిక్లీ హీట్ టాల్క్

హైదరాబాద్: ఏమిటి మీరు రోజూ ప్రయాణం చేస్తూ ఉంటారా? దీనికి జవాబు అవును గనుక అయితే ఈ పొడుస్తున్న- మండుతున్న వేసవిలో ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఎక్కువ సమయం నిలిచి ఉండి మీరు ఇబ్బంది పాలు అవుతూ ఉండవచ్చు. రోజూ మండే వేసవిని మీరు భరిస్తున్నారు కానీ దీనితో పాటు వేడి అలసట, చెమట, శరీర దుర్గంధం మరియు చెమటకాయల వలన ఏర్పడే దురదల వంటి వేసవిలో ఏర్పడే ఇతర సమస్యలను కూడా ఎదుర్కొన వలసి వస్తుంది.
డెర్మీకూల్, ఇమామి లిమిటెడ్ హౌస్ నుండి భారత్ యొక్క ప్రాముఖ్యత పొందిన ప్రిక్లీ హీట్ పౌడర్ చెమటకాయల కోసం డెర్మొటాలజిస్ట్ ద్వారా ఆమోదించబడిన ఒక పరిష్కారం. ఇది “వేప” మరియు “తులసి యొక్క డబుల్ పవర్ కలిగి ఉంది. ఈ సంవత్సరం వేసవి కోసం ఈ బ్రాండ్ హైదరాబాద్లో ఆలోచనాత్మక చొరవ మొదలు పెట్టింది. ఈ చొరవ




కారణంగా నగరంలోని ప్రముఖ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద తాత్కాలిక షేడ్స్ నిర్మించబడినాయి. దీనివలన పాదచారులు అనగా కొనుగోలు చేయువారు మరియు ఆఫీసులకు వెళ్లువారు, విద్యార్థులు, సైకిళ్ళు, టూ–వీలర్, కారు నడిపే వారికి వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ షేడ్స్ కేవలం ఒక నెల రోజులకు మాత్రమే నిర్మించబడినాయి, కానీ భయంకరంగా “నిప్పులు చెరుగుతున్న వేడి” నుంచి తక్కువ సమయానికైనా హాయినందించే ఉపశమనం పొందగలరు. షేడ్స్ ప్రత్యక్ష సూర్య కిరణాల నుండి కాంతిని తగ్గించడం ద్వారా డ్రైవర్లకు దృశ్యమానుతను మెరుగు పరచడంలో సహాయపడుతాయి, సురక్షితమైన ట్రాఫిక్ వాతావరణానికి సంభావ్యంగా తోడ్పడుతుంది
ఈ చొరవ ననుసరించి హైదరాబాద్ యొక్క పర్వత్ నగర్, మాధాపూర్ లోని రెండు స్థానాల్లో డెర్మీకూల్ ఓవర్ హెడ్ ట్రాఫిక్ సిగ్నల్ షేడ్స్ నిర్మించ బడినాయి.
ఈ వేసవి కాలంలో భారత్ లోని అనేక రాష్ట్రాలలో 40 స్థానాల్లో అనేక దశలలో ఈ చొరవ మొదలు పెట్టబడింది. వేసవి ఉష్ణోగ్రత ఎల్లప్పుడూ 35 డిగ్రీ సెల్సియస్ కంటే ఎక్కువగా ఉండే ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్ మరియు ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో నిర్మిస్తున్నారు.

### చార్జ్ పాయింట్ ఆపరేటర్స్ సొసైటీ ఆఫ్ ఇండియా

## తెలంగాణ ఎనర్జీ కార్యదర్శి కి సత్కారం

హైదరాబాద్ :భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వృద్ధికి పునాది వేసే విధంగా, చార్జ్ పాయింట్ ఆపరేటర్స్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రభుత్వ విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తాని యాను సత్కరించింది.
వారు తీసుకొచ్చిన కీలక విధాన మార్పు వల్ల, ఇప్పుడు 150 కిలోవాట్ల వరకు ఉన్న ఈవీ చార్జింగ్ స్టేషన్లు హై–టెన్షన్ కనెక్షన్ అవసరం లేకుండా, తక్కువ ఖర్చుతో, తక్కువ టెన్షన్క నెక్షన్లతోనే పనిచేయగలవు. దీని వల్ల మిగతా ఖర్చులు తగ్గి, ప్రాజెక్ట్ ప్రారంభంలో వచ్చే ఆలస్యం తగ్గుతుంది.చార్జ్ పాయింట్ ఆపరేటర్స్ సొసైటీ ఆఫ్ ఇండియా బోర్డ్ మెంబర్ మరియు థండర్ ప్లస్ సిఈఓ రాజీవ్ వైఎస్ఆర్ మాట్లాడుతూ అన్నారు: “ఈ విధానం వల్ల %జుఎ% చార్జింగ్ స్టేషన్ల వేగవంతమైన ఏర్పాటుకు ప్రధాన అడ్డంకి తొలగుతుంది. 2030 నాటికి తెలంగాణలో 6,000 పబ్లిక్ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం



ముందుకు వెళ్తోంది, ఇది భారతదేశ ఈవీ విప్లవాన్ని వేగవంతం చేస్తుంది.”హైదరాబాద్లో జరిగిన సత్కార కార్యక్రమంలో పరిశ్రమకు చెందిన ప్రముఖులు పాల్గొని, సుల్తానియాను వ్యక్తిగతంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఈవీ రంగ అభివృద్ధికి పూర్తి మద్దతు ఇవ్వడం కొనసాగిస్తుందని చెప్పారు. “150 కిలోవాట్ల వరకు %ూు% వర్గీకరణ పెంచడం ద్వారా తెలంగాణ అనేక రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది. ఇది ప్రభుత్వ%–%పరిశ్రమ కలసి పని చేస్తే సాధ్యమవుతుం దనేది నిరూపిస్తుంది.” అన్నారు.ఈ ఈవెంట్కు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ %డ% ఎండి శ్రీ ముశరఫ్ అలీ ఫరూఖీ %ఝూు% మరియు తెలంగాణ గ్రీన్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్పర్సన్ స్మిత అనిల వవిల్లా హాజరయ్యారు.

## గచ్చిబౌలిలో క్రౌన్ వెట్ కొత్త క్లినిక్ ప్రారంభం




ఆధునిక వెటర్నరీ క్లినిక్ల చైన్ అయిన క్రౌన్ వెట్, భారతదేశవ్యాప్తంగా పెంపుడు జంతువుల కుటుంబాలకు అధిక–నాణ్యత, ప్రేమతో కూడిన పశువైద్య సంరక్షణను అందించాలనే తమ లక్ష్య సాకార దిశగా మరో అడుగు ముందుకు వేస్తూ తమ సరికొత్త క్లినిక్–క్రౌన్ వెట్ గచ్చిబౌలిని ప్రారంభించినట్లు వెల్లడించింది. పెంపుడు జంతువుల పట్ల నగరం యొక్క లోతైన ప్రేమ , విశ్వసనీయ పశువైద్య సేవలకు పెరుగుతున్న డిమాండ్ ఆధారంగా ఈ సరికొత్త క్లినిక్ ప్రారంభంతో, క్రౌన్ వెట్ ఇప్పుడు హైదరాబాద్ వ్యాప్తంగా మూడు క్లినిక్లను నిర్వహిస్తోంది (హైటెక్ సిటీ మరియు బంజారా హిల్స్ వంటి రెండు ఇతర ప్రదేశాలు సహా) . క్రౌన్ వెట్, గచ్చిబౌలి, ఉదయం 9:00 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు పనిచేస్తుంది.“మా గచ్చిబౌలి క్లినిక్ ప్రారంభంతో, ప్రపంచ స్థాయి, ప్రేమతో కూడిన పశువైద్య సంరక్షణను మరిన్ని పెంపుడు జంతువుల కుటుంబాలకు అందుబాటులోకి తీసుకురావాలనే మా లక్ష్యాన్ని మేము కొనసాగిస్తున్నాము. ప్రతి క్రౌన్ వెట్ క్లినిక్ పెంపుడు జంతువులకు వైద్య నైపుణ్యం మాత్రమే కాదు, సానుభూతి, గౌరవం మరియు వాటి శ్రేయస్సు పట్ల అచంచలమైన నిబద్ధత అవసరమనే నమ్మకంపై నిర్మించబడింది,” అని క్రౌన్ వెట్ వ్యవస్థాపకులు ప్రతాప్సిన్హ్ గైక్వాడ్ అన్నారు

### శామ్ సంగ్ గాడ్జెట్లు

## ఉపకరణాలపై భారీ తగ్గింపులు!




గురుగ్రామ్ – శామ్సంగ్, భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, ఈ వేసవిని మరింత వేడెక్కిస్తూ తన బ్లాక్బస్టర్ సేల్ ‘ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్’ను మళ్లీ తెస్తోంది! మే 1 నుంచి ప్రారంభమయ్యే ఈ ఆసక్తికరమైన షాపింగ్ ఉత్సవం, శామ్సంగ్ అత్యాధునిక ఉత్పత్తులపై అద్భుతమైన మరియు పరిమిత కాలం కోసం అందించే ప్రత్యేక ఆఫర్లను తీసుకురానుంది. ఈ ఆఫర్లు ప్రత్యేకంగా శామ్సంగ్ షాప్ యాప్ మరియు శామ్సంగ్ ఎక్స్క్లూజివ్ స్టోర్లలో లభిస్తాయి. శామ్సంగ్ గ్యాలక్సీ ఎస్ , గ్యాలక్సీ జెడ్మరియు గ్యాలక్సీ స్ట్ర స్మార్ట్ఫోన్ సిరీస్ యొక్క ఎంచుకున్న మోడళ్లపై వినియోగదారులు 41% వరకు తగ్గింపును పొందవచ్చు. ఇది సరికొత్త ఫోల్డబుల్స్ అయినా లేదా శక్తివంతమైన కెమెరా–సెంట్రిక్ మోడల్స్ అయినా, ప్రతి టెక్ ఔత్సాహికులకు ఏదో ఒకటి ఉంటుంది. అదనంగా, ఎంచుకున్న గ్యాలక్సీ టాబ్లెట్లు, ఉపకరణాలు మరియు ధరించగలిగినవి 50% వరకు తగ్గింపుతో లభిస్తాయి, ఇది మీ గ్యాలక్సీ పర్యావరణ వ్యవస్థను పూర్తి చేయడానికి సరైన సమయం. అంతే కాదు, సజావు మరియు బహుముఖ టాబ్లెట్ లాంటి అనుభవాన్ని కోరుకునే వినియోగదారులు ఎంచుకున్న గ్యాలక్సీ బుక్ 5 మరియు బుక్ 4 ల్యాప్టాప్లపై 35% వరకు తగ్గింపును పొందవచ్చు మరియు గ్యాలక్సీ స్టై తో వారి వర్క్ఫ్లో పెంచవచ్చు. కొత్త గ్యాలక్సీ ట్యాబ్ శ్రీస్10 ఈఎఫ్ సిరీస్ను కొనుగోలు చేసే వినియోగదారులకు కేబుల్ లేకుండా 45 వాట్స్ ఛార్జర్ 2999 రూపాయలు ఉచితంగా లభిస్తుంది.

## మేక్ ఇన్ ఇండియా స్మార్ట్ స్పీకర్ ను ఆవిష్కరించిన ఫోన్ పే




మర్చంట్ల మారుతున్న వ్యాపార అవసరాలకు తగినట్టు అప్గ్రేడ్ చేసిన తన సరికొత్త స్మార్ట్స్పీకర్ను ఆవిష్కరించామని ఫోన్పే నేడు ప్రకటించింది. ఒరిజినల్ స్మార్ట్స్పీకర్ పునాదులపై నిర్మిం చిన దీనిని భారతదేశంలోనే తయారు చేయడం గమనార్హం. తాజా అప్గ్రేడ్ ఇదివరకటి స్మార్ట్స్పీకర్లోని పాపులర్ ఫీచర్లను అలాగే కొనసాగిస్తూనే, ముఖ్యమైన మెరుగుదలలను కూడా ప్రవేశపెట్టింది.దీనిపై ఫోన్పేలోని మర్చంట్ బిజినెస్ విభాగం చీఫ్ బిజినెస్ ఆఫీసర్ యువరాజ్ సింగ్ షెకావత్ మాట్లాడుతూ, “భారతదేశంలో తయారైన మా సరికొత్త స్మార్ట్స్పీకర్లను ప్రవేశపెట్టడం మాకెంతో ఆనందంగా ఉంది. స్థానికంగా ఈ పరికరాలను తయారు చేయడం వల్ల మా మర్చంట్ల నిర్దిష్ట అవసరాలు, ప్రాధాన్యతలకు తగ్గట్టు ఉత్పత్తులను సిద్ధం చేసే సౌలభ్యతలను మాకు అందిస్తుంది. ఈ స్మార్ట్స్పీకర్లు, దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ఆర్థిక సేవలు అంతగా లేని మారుమూల ప్రాంతాలలోని మర్చంట్లకు ఆర్థిక మేళవింపును ప్రోత్సహించడంతో పాటు దేశంలోని డిజిటల్ రూపాంతరంలో భారతీయ తయారీదారులు కూడా అంతర్గత భాగస్వాములయ్యేలా స్థానిక నవ్యావిష్కరణలను ప్రోత్సహిస్తాయి” అని అన్నారు.

## వేల్యూ ఇన్వెస్టింగ్ కి పెరుగుతున్న ప్రాధాన్యత

TATA mutual fund

హైదరాబాద్: భారతీయ ఈక్విటీ మార్కెట్ అప్రమత్తతతో కూడుకున్న ఆశావహ దశలో ఉంది. %ఖీ%25 చివరి త్రైమాసికంలో చాలా మటుకు కంపెనీలు చెప్పుకోతగ్గ ఆదాయ వృద్ధి సాధించినప్పటికీ, భౌగోళికరాజకీయ ఉద్రిక్తతలు, టారిఫ్ యుద్ధాల విస్తృత ప్రభావాలు ఇన్వెస్టర్లను ఆందోళనకు గురి చేస్తున్నాయి.ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో లార్జ్ క్యాప్ షేర్లు, రిస్కు–రివార్డు మధ్య కాస్తంత ఎక్కువ సమతౌల్యతను అందించే అవకాశాలు ఉన్నాయి. ఇక మిడ్, స్మాల్ క్యాప్ వేల్యుయేషన్లు వాటి దీర్ఘకాలిక సగటుల కన్నా అధిక స్థాయిలోనే కొనసాగుతున్నాయి. రాబోయే రోజుల్లో నాణ్యత, మార్జిన్ ధోరణులను బట్టి స్టాక్ ఎంపిక కీలకంగా ఉంటుంది. “ఇటీవలి పటిష్ఠమైన ర్యాలీ అనంతరం మార్కెట్లు మళ్లీ నాణ్యమైన, నిలకడైన కాంపౌండెడ్ ప్రయోజనాలు ఇచ్చే స్టాక్స్పైపు దృష్టి పెట్టే అవకాశం ఉంది. టారిఫ్లపరంగా కఠినతర పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఫైనాన్షియల్స్, యుటిలిటీస్, ఎనర్జీ, సిమెంట్, పెట్రోకెమికల్స్, సర్వీసెస్, డిఫెన్సివ్ ఎఫ్ఎంసీజీ వంటి దేశీయ పరిస్థితుల ఆధారిత రంగాలు స్థిరమైన ఫలితాలు ఇచ్చే అవకాశం ఉంది” అని టాటా అసెట్ మేనేజ్మెంట్ ఫండ్ మేనేజర్ సోనమ్ ఉదాసీ తెలిపారు.

# ప్రధాని మోడీతో రక్షణ కార్యదర్శి భేటీ

## సరిహద్దు ఉద్రిక్తతలపై రక్షణ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ వివరణలు



న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్రమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అదే సమయంలో పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఏ క్షణమైనా దాడి చేయొచ్చన్న ఊహగానాలు వెలువడుతున్న వేళ, ప్రధాని నరేంద్ర మోదీతో భారత రక్షణ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ సోమవారం మధ్యాహ్నం సమావేశమయ్యారు.ఆదివారం వైమానిక దళ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, శనివారం నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠితో ప్రధాని మాట్లాడారు. ఈ ఇద్దరితో మోదీ భద్రతా పరిస్థితిపై చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అరేబియా సముద్రంలోని క్లిష్టమైన మార్గాల్లోని పరిస్థితిని ప్రధానికి నేవీ చీఫ్ త్రిపాఠి వివరించారు. వైమానిక దళ చీఫ్, నేవీ చీఫ్తో మాట్లాడిన మోదీ, తాజాగా రక్షణ కార్యదర్శితో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాంలో 26 మందిని బలిగొన్న ఉగ్రవాదులను తగిన గుణపాఠం చెప్పాలని కేంద్రం ఇప్పటికే ప్రతినబూనింది. ఈ క్రమంలో గత మంగళవారం జరిగిన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆర్మీకి పూర్తి స్వేచ్ఛనివ్వాలని ప్రధాని మోదీ నిర్ణయించారు. దీంతో భద్రతా ఉన్నతాధికారులతో ఇప్పుడు వరుసగా కీలక భేటీలు నిర్వహిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

## 'సినిమా' చూపిస్తున్న ట్రంప్

### .. విదేశాల్లో నిర్మించే చిత్రాలపై 100శాతం టారిఫ్




వాషింగ్టన్: టారిఫ్ బాంబుతో ప్రపంచ దేశాలతో పాటు అమెరికన్లనూ వణికిస్తున్నారు అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటికే సుంకాల మోతతో పలు రంగాలను కుదిపేసిన ఆయన.. సినీ పరిశ్రమనూ వదల్లేదు. విదేశాల్లో చిత్రీకరించి అమెరికాలో విడుదల చేసే సినిమాలపై 100శాతం టారిఫ్లు విధిస్తున్నట్లు తాజాగా సంచలన ప్రకటన చేశారు. కొందరు హాలీవుడ్ను నాశనం చేస్తున్నారని, అందుకే ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్లో పోస్ట్ చేశారు.

"అమెరికాలో సినీ పరిశ్రమ వేగంగా పతనమవుతోంది. మా దర్శక, నిర్మాతలు, స్టూడియోలను యునైటెడ్ స్టేట్స్ నుంచి దూరం చేసేందుకు ఇతర దేశాలు అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. దీంతో హాలీవుడ్ ఇతర సినీ రంగ విభాగాలు నాశనమవుతున్నాయి. ఇతర దేశాలు చేస్తున్న సమష్టి కుట్ర ఇది. దీన్ని దేశ భద్రతకు ముప్పుగా పరిగణిస్తున్నాం. అందువల్ల, విదేశీ గడ్డపై నిర్మించి మన దేశంలోకి వచ్చే సినిమాలపై 100శాతం సుంకం విధించే ప్రక్రియను వెంటనే ప్రారంభించేలా వాణిజ్య శాఖ, వాణిజ్య ప్రతినిధులకు అధికారాలు ఇస్తున్నా" అని ట్రంప్ రాసుకొచ్చారు. దీనిపై అమెరికా వాణిజ్య మంత్రి హొవర్డ్ లుట్నిక్ స్పందిస్తూ.. 'మేం దానిపై పని చేస్తున్నాం' అని సమాధానమిచ్చారు.అయితే, అమెరికాలో సినిమాలను విడుదల చేసే విదేశీ నిర్మాణ సంస్థలకు ఈ టారిఫ్లు విధిస్తారా? ఓవర్సీస్లో నిర్మించే అమెరికా సినిమాలపై వేస్తారా అన్న దానిపై స్పష్టత లేదు. త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడి కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాలను వస్తువుగా కాకుండా.. మేధో సంపత్తిగా పరిగణిస్తుండటంతో వీటిపై ఎలాంటి టారిఫ్లు విధించడం లేదు. అయితే, హాలీవుడ్ వెలుపల షూటింగ్ చేసే సినిమాలు, టెలివిజన్ కార్యక్రమాలకు కొన్ని నగరాలు భారీ ఎత్తున పన్ను మినహాయింపులు కల్పిస్తున్నాయి. దీంతో ఇటీవల కాలంలో చాలా నిర్మాణ సంస్థలు తమ కార్యకలాపాలను హాలీవుడ్ నుంచి టొరంటో (కెనడా), డబ్లిన్ (ఐర్లాండ్) వంటి నగరాలను తరలించాయి. ఈ క్రమంలోనే ట్రంప్ తాజా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

## భారత్ పై యుద్ధానికి. రెడీ : పాకిస్తాన్

### మరో పాకిస్తాన్ ఫతహ్ మిస్సైల్ ప్రయోగం



ఇస్లామాబాద్: పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్తాన్ల మధ్య యుద్ధ భయాలు కొనసాగుతున్నాయి. ఈ తరుణంలో పాకిస్తాన్ ఫతహ్ అనే సర్ఫేస్-టు-సర్ఫేస్ మిస్సైల్ను పరీక్షించింది. 120 కిలోమీటర్ల రేంజ్ శత్రు స్థావరాల్ని నిర్వీర్యం చేస్తుందని పాకిస్తాన్ ఆర్మీ ప్రకటించింది. ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (%×ూా=%) విడుదల చేసిన ప్రకటనలో ఈ మిస్సైల్ టెస్ట్ ప్రధానంగా మిస్సైల్ హార్డ్వేర్,సాఫ్ట్వేర్ పనితీరును పరీక్షించడం, అలాగే మిస్సైల్లో ఉపయోగించిన ఆధునిక నావిగేషన్ వ్యవస్థ, ఖచ్చితత్వాన్ని నిర్ధారించడమే దీని ముఖ్య ఉద్దేశమని పేర్కొంది. ఈ ప్రయోగానికి రెండ్రోజుల ముందు పాకిస్తాన్ 450 కిలోమీటర్ల రేంజ్అబ్దాలి వెపన్ సిస్టమ్ మిస్సైల్ను పరీక్షించినట్టు ప్రకటించింది.

**కొనసాగుతున్న ఉద్రిక్తత ః** ఈ మిలటరీ చర్యలు పాకిస్తాన్-భారతదేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య జరుగుతున్నాయి. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్ర దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి పాకిస్తాన్ ఆధారిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ గ్రూప్ ఈ దారుణానికి ఒడిగట్టింది.

**పాక్పై భారత్ ఆంక్షలు :** దీనికి ప్రతిగా, భారత్.. పాకిస్తాన్పై కఠిన చర్యలు తీసుకుంటుంది. ఇండస్ వాటర్ ట్రీటీని నిలిపివేయడం, పాకిస్తాన్ పౌరులకు జారీ చేసిన వీసాలను రద్దు వంటి చర్యలు ఉన్నాయి. మరోవైపు, పాకిస్తాన్ తరచూ నియంత్రణ రేఖ (%ూశీజ%) వద్ద కాల్పులకు పాల్పడుతుండగా, భారత్ కూడా గట్టి ప్రతిస్పందన ఇస్తోంది

## హిందువులను పంపించేయండి

### కెనడాలో రెచ్చిపోతున్న ఖలిస్థానీలు..

టొరొంటో : కెనడా దేశంలో ఖలిస్థానీలు రెచ్చిపోతున్నారు. తాజాగా ఆ దేశం నుంచి 8 లక్షల మంది హిందువులను వెనక్కి పంపించాలంటూ వేర్పాటు వాదులు టొరొంటోలోని మాల్టన్ గురుద్వారాలో ఓ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాళ్లు భారత ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్షా, విదేశాంగ మంత్రి జై శంకర్ బొమ్మలను అభ్యంతరకర రీతిలో ఓ పంజరంలో పెట్టారు.అయితే, ఇటీవల ఖలిస్థానీ మద్దతుదారులు ఓ మందిరంలో విధ్వంసం సృష్టించారు. ఆ తర్వాత ఈ కార్యక్రమం జరిగింది. కెనడాలోని హిందూ సమాజానికి చెందిన ఓ నాయకుడు షవన్ బిండా ఈ వీడియోను ఎక్స్ (ట్విట్టర్) లో పోస్టు చేశారు. ఇది భారత ప్రభుత్వంపై చేస్తున్న ఆందోళన కాదు.. ఖలిస్థానీ గ్రూపునకు ఉన్న హిందూ వ్యతిరేకత అని పేర్కొన్నారు. కెనడాలో జరిగిన అతి భయంకరమైన దాడికి ఈ గ్రూపే కారణమని రాసుకొచ్చారు. కనిష్కా బాంబింగ్ ఘటనను గుర్తు చేస్తూ అతడు ఈ వ్యాఖ్యలు చేశారు.కాగా, కెనడాకు చెందిన విలేకరి డానియల్ బోర్డమన్ కూడా హిందూ వ్యతిరేకతను రెచ్చగొడుతూ ఖలిస్థానీలు నిర్వహించిన కార్యక్రమం వీడియోను నెట్టింట షేర్ చేశారు. అంతేకాదు ఖలిస్థానీలపై చర్యలు తీసుకోవడంలో కొత్త ప్రధాని మార్క్ కార్నీకి.. మాజీ ప్రధాని ట్రూడోకు ఏమైనా తేడా ఉందా అని క్వశ్చన్ చేశారు. ఖలిస్థానీలు భారత్ కు చెందిన కేంద్ర మంత్రులను బెదిరించడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల రైల్వేశాఖ సహాయమంత్రి రవనీత్ సింగ్ బిట్టూను హత్య చేయడానికి కుట్రలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ విషయాన్ని స్వయంగా అతడే వెల్లడించారు. సోషల్ మీడియాలో లీకైన కొన్ని స్క్రీన్ షాట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపాడు. దే

# పాక్కి అప్పు ఇవ్వొద్దు

- పాక్ పై భారత్ పై నాన్షియల్ స్టైక్..
- అప్పులు చేసి ఉగ్రవాద సంస్థలను పోషిస్తోంది
- ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ గ్రే లిస్టులో మళ్లీ పాక్కు చేర్చాలి
- ఆసియా డెవలప్ మెంట్ బ్యాంక్ కు భారత ఆర్థిక శాఖ లేఖ
- వివరాలు వెల్లడించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

ఢిల్లీ : పహల్గాం ఉగ్రదాది తర్వాత పాకిస్తాన్పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్ చేస్తోంది భారత్. ఇప్పటికే ఐఎంఎఫ్ తలుపు తట్టిన ప్రధాని మోదీ సర్కార్ తాజాగా, ఇటలీలో ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ను సంప్రదించింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్కు రుణాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేసింది. ఏడీబీ వార్షిక సమావేశం కోసం ఇటలీకి వెళ్లిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంక్ చీఫ్తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పాకిస్తాన్కు ఇస్తున్న ఏడీబీ రుణాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదేశానికి అప్పిస్తే.. ఆ సొమ్ము మొత్తం ఉగ్ర సంస్థల ఖాతాల్లోకి వెళుతోందని వివరించారు.

పాకిస్తాన్ ప్రభుత్వం, సైన్యం నుంచి ఉగ్రవాద సంస్థలకు నిధులు మళ్లుతున్నాయని నిర్మల పేర్కొన్నారు. ఫలితంగా ఉగ్రవాదం వ్యాప్తి జరుగుతోందన్నారు. ఇటలీ ఆర్థిక మంత్రి గియాన్కార్లో జియోర్ గెట్టితో జరిగిన భేటీలోనూ ఇదే అంశాన్ని నిర్మలా సీతారామన్ ప్రస్తావించారని అధికార వర్గాలు తెలిపాయి. ఫైనాన్షియల్ యాక్షన్



టాస్క్ ఫోర్స్ గ్రే లిస్టులో మళ్లీ పాక్కు చేర్చాలని ఆమె కోరారని పేర్కొన్నాయి. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్ ప్రస్తుతం ఆసియా అభివృద్ధి బ్యాంకు అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి రోజులు వెళ్లదీస్తోంది. వివిధ రంగాల అభ్యున్నతి కోసమని చెబుతూ ఈ సంస్థల నుంచి పాకిస్తాన్ అప్పులు తీసుకుంటోంది.

**ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో మళ్లీ పాక్కు చేరిస్తే**

2024 జులైలో మూడేళ్ల కాల వ్యవధి కోసం రూ.59వేల కోట్ల (7 బిలియన్ డాలర్ల) రుణ ప్యాకేజీని పాకిస్తాన్కు ఐఎంఎఫ్ మంజూరు చేసింది. దీనిపైనా ఐఎంఎఫ్ ఎదుట ఆందోళన వ్యక్తం చేయాలని భారత సర్కారు యోచిస్తోంది. ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో మళ్లీ పాకిస్తాన్ను చేర్చాలని ఐరోపా దేశాలను భారత్ బలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు అనుకూలంగా నిర్ణయం వెలువడితే.. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు భారీ నష్టం కలుగుతుంది. ఆ దేశం అంతర్జాతీయ సంబంధాలు దెబ్బతింటాయి.

అంతర్జాతీయ స్థాయిలో పాకిస్తాన్ ఆర్థిక ప్రతిష్ఠ దెబ్బతింటుంది. పాకిస్తాన్కు అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు అందించే నిధుల వినియోగంలో పారదర్శకత అవసరమని భారత్ వాదిస్తోంది. తద్వారా పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు నిధులు చేరకుండా నిలువరించొచ్చని భారత సర్కారు సూచిస్తోంది. దీనివల్ల ప్రాంతీయ సుస్థిరత సాధ్యమవుతుందని అంటోంది.

# మా అండ మీకుంది

- భారత ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్
- పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన రష్యా అధ్యక్షుడు
- భారత్-పాక్ సరిహద్దులలో ఉద్రిక్తతలపై ఆందోళన
- ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపేతం

న్యూఢిల్లీ : భారత్-పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ కాల్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తిమద్దతు ఉంటుందని ప్రకటించారు.

ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని మోదీ, పుతిన్ పునరుద్ఘాటించారు. మే 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై అధ్యక్షుడికి మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది రెండుదేశాల మధ్య వార్షిక సదస్సు భారత్లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ



విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది. పహల్గాంలోని బైసరన్ లోయల ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి తాము బాధ్యులమని పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు చెందిన "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" బాధ్యత ప్రకటించుకుంది. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. ఇక ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ఉద్రిక్తతల వేళ.. ఐరాస భద్రతామండలి ( %ఠ్రీశీంవస-నశీశీ ఎవవ్అఅస్త్ర%)లో సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలోనే పుతిన్ ఫోన్ చేశారు. ఇంతకుముందు పహల్గాం ఘటన తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ప్రధాని మోదీకి పుతిన్ లేఖ రాశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి క్రూరమైన నేరానికి ఎలాంటి సమర్థన లేదని పేర్కొన్నారు.

# భారత రక్షణ వెబ్ సైట్లు టార్గెట్

- మరోమారు పాకిస్థానీ హ్యాకర్ల సైబర్ దాడులు
- కీలక సమాచారం హ్యాకర్లు సేకరించినట్లు అనుమానం

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఉద్రిక్తతలు నెలకొన్న వేళ భారత్పై పాకిస్థాన్ సైబర్ దాడులకు దిగినట్లు తెలుస్తోంది. భారత రక్షణ వెబ్సైట్లు లక్ష్యంగా పాకిస్తానీ హ్యాకర్లు సైబర్ దాడులు చేసినట్లు సమాచారం. ఈ మేరకు పాకిస్థానీ హ్యాకర్లు ప్రకటించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇండియన్ మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీస్, మనోహర్ పారికర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలిసిస్ సంస్థలపై హ్యాకింగ్ చేసి విలువైన సమాచారాన్ని సేకరించినట్లు వారు పేర్కొన్నట్లు చెప్పాయి.రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆర్మర్డ్ వెహికల్ నిగమ్ లిమిటెడ్ అధికారిక వెబ్సైట్ను శాశ్వతంగా క్లోజ్ అయ్యేలా హ్యాకర్లు ప్రయత్నించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. దీంతో వెబ్సైట్ను క్షుణ్ణంగా ఉద్దేశపూర్వకంగా ఆడిట్ చేయడానికి ఆఫ్లైన్లో ఉంచినట్లు చెప్పాయి. అదే సమయంలో సైబర్ భద్ర



తా నిపుణులు, ఏజెన్సీలు చురుకుగా పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నాయి.భద్రతా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, డిజిటల్ రక్షణను బలోపేతం చేయడానికి, తదుపరి చొరబాటు ప్రయత్నాల నుంచి రక్షణ కల్పించడానికి అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. భవిష్యత్తులో సైబర్ బెదిరింపుల వల్ల ఎలాంటి నష్టం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంపై దృష్టి సారించినట్లు వెల్లడించాయి.

అయితే పహల్గాం ఉగ్రదాడితో సమయంలో పాక్ హ్యాకర్లతో ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు ఇప్పటికే హెచ్చరించాయి. ఆ తర్వాత పాక్ కోసం పనిచేసే హ్యాకర్లు ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ను లక్ష్యంగా చేసుకున్నారు. భారత్లో పది లక్షల సైబర్ దాడులకు పాల్పడినట్లు మహారాష్ట్ర సైబర్ విభాగం వెల్లడించింది. మరికొన్ని ప్రభుత్వ వెబ్సైట్లను హ్యాక్ చేయడానికి ప్రయత్నించగా సైబర్ భద్రతా సంస్థలు వాటిని తిప్పికొట్టినట్లు పేర్కొంది.

ఇటీవల జమ్ము మున్సిపల్ కార్పొరేషన్పై సైబర్దాడి జరిగిందని కీలకమైన డేటాను హ్యాకర్లు చోరీ చేశారని అధికారులు వెల్లడించారు. దీంతో ప్రభుత్వ డేటాకు సంబంధించిన అనేక సర్టిఫికెట్లు పోయినట్లు తెలిపారు. అయితే భారత ప్రభుత్వం ఇప్పటికే సైబర్ సెక్యూరిటీ అలర్ట్ జారీ చేసింది. ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీలు తమ సైబర్ సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేసుకోవాలని అధికారులకు సూచించింది.

# భారత సైన్యం 'మిషన్ 54 రెడీ

## ఉగ్రవాదులు దాగి ఉన్న ప్రదేశాల గుర్తింపు..

న్యూఢిల్లీ : పహల్గామ్లో దాడి చేసిన వారి దాక్కున్న ప్రదేశాలు బయటపడ్డాయి. ఉగ్రవాదుల కోసం అన్వేషణ ఇప్పుడు 54 మార్గాలపై దృష్టి సారించింది. బైసరన్ లోయ నుండి 54 మార్గాలు వేర్వేరు దిశల్లో వెళ్తాయి. ఈ మార్గాల్లో కొన్ని దట్టమైన అడవులు, పర్వతాల వైపు పైకి వెళ్తాయి. మరికొన్ని మార్గాలు మైదానాలలో క్రిందికి వెళ్తాయి. ఈ మార్గాలు కాశ్మీర్లోని వివిధ ప్రాంతాలకు అనుసంధానించబడి ఉన్నాయి.ఈ అటవీ రహదారులలో సైన్యం, సీఆర్పీఎఫ్, జమ్మూ కాశ్మీర్ పోలీసుల భారీ ఆపరేషన్ జరుగుతోంది. ఇప్పటికే చాలా మంది ఓవర్ గ్రౌండ్ వర్కర్లను అరెస్టు చేశారు. భద్రతా దళాలు వారిని శోధన కార్యకలాపాల కోసం అడవులకు తీసుకెళున్నాయి. అనేక చోట్ల దాక్కున్న ప్రదేశాలు కూడా కనుగొన్నారు. కానీ చాలా కాలంగా వాటిలో ఎవరూ నివసించడంలేదు. మూలాల ప్రకారం, ఉగ్రవాదులు ప్రస్తుతం అడవిలోని ఒక రహస్య ప్రదేశంలో దాక్కున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటివరకు, కేవలం ముగ్గురు ఉగ్రవాదులు మాత్రమే పహల్గామ్ కాల్పుల్లో పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. మిగిలిన కొంతమంది ఉగ్రవాదులు వెనుక నుండి సహకరించినట్లు భావిస్తున్నారు. ఉగ్రవాద దాడికి ముందు, పర్యాటక ప్రదేశాలపై రెక్కీ నిర్వహించిన దుండగులు, అదును చూసి కాల్పులకు తెగబడినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. కాగా, పహల్గామ్లో వివిధ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. ఇక్కడి వచ్చే వారే లక్ష్యంగా దాడికి పాల్పడ్డారు ఉగ్రవాదులు. ఏప్రిల్ 22న పహల్గామ్లో ఉగ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో నిరాయుధులైన ప్రజలు లక్ష్యంగా చేసుకున్నారు. ఆయుధాలు ధరించిన ఉగ్రవాదులు ప్రజలను వారి మతం గురించి అడిగిన తర్వాత



చంపారు. ఈ దాడిలో, 26 మంది అమాయకులైన పర్యాటకులను పొట్టనబెట్టుకున్నారు. ఈ ఉగ్రవాద దాడి తర్వాత, భారతదేశం పాకిస్తాన్పై కఠిన చర్యలు తీసుకుంది.దీంతో పాటు, ఉగ్రవాద నిర్మూలన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేస్తోంది. గతంలో అరెస్టు చేసిన ఓవర్ గ్రౌండ్ వర్కర్లను NIA విచారించి, ఆధారాలను సేకరిస్తోంది. ఇదిలావుంటే, ఇప్పటికే ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. TRF అనేది లష్కరే తోయిబా అనుబంధ సంస్థ.

# ట్రంప్తో ప్రపంచ నాశనం

### 'విధ్వంసానికి పాల్పడే స్వార్థపూరిత వ్యక్తి ట్రంప్'

### హాలీవుడ్ నటుడు సీన్ పెన్ తీవ్ర వ్యాఖ్యలు



వాషింగ్టన్: వ్యక్తిగత జీవితంతోనే కాదు.. రాజకీయ అభిప్రాయాలతోనూ వివాదాస్పదమైన హాలీవుడ్ నటుడు సీన్ పెన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అధికారాన్ని నిలుపుకోవడానికి ప్రపంచాన్ని నాశనం చేస్తారన్నారు. అంతేకాదు.. హంతకుడైన అసూయపూరిత జీవిత భాగస్వామిగా అభివర్ణించారు. డెమొక్రటిక్ ప్రతినిధి ఎరిక్ స్వాల్వెల్తో కలిసి జిమ్ అకోస్టా పాడ్ కాస్ట్ 'ది జిమ్ అకోస్టా షో'లో పెన్ మాట్లాడారు.తనకు కాకపోతే ఇంకెవ్వరికీ దక్కవద్దన్న ధోరణి ట్రంప్లో ఉంటుందన్నారు. తన అధికారంతో విధ్వంసానికి పాల్పడే స్వార్థపూరిత వ్యక్తిగా ట్రంప్ను అభివర్ణించారు. మూడోసారి అధ్యక్ష పదవికోసం ట్రంప్ ప్రయత్నిస్తు న్నారా అని అడిగిన ప్రశ్నకు పెన్ పైవిధంగా సమాధానమిచ్చారు. ఇక డెమొక్రా ట్ అయిన ఎరిక్ స్వాల్వెల్ మాట్లాడుతూ.. నియంతలెప్పుడూ తమ వారసత్వాన్ని కొనసాగించడానికి ప్రణాళికలు వేయలేదన్నారు. తనను తాను రక్షించుకో వడానికి దేశాన్ని ఏం చేయడానికైనా ట్రంప్ సిద్ధమవుతారని వ్యాఖ్యానించారు.

### లపు దేశవ్యాప్తంగా

## వైమానిక దాడులపై మాక్ డ్రిల్!

### అన్ని రాష్ట్రాలకు కేంద్ర హెూం శాఖ ఆదేశం



న్యూఢిల్లీ : ఉగ్రవాదుల ఎరివేతలో భాగంగా పాకిస్థాన్లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడి చేయాలని డిసైడ్ అయిం ది. ఆ విషయాన్ని స్వయంగా ప్రధాని మోదీనే ప్రకటించారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత.. స్పందిస్తూ ఉగ్రవాదులను, వారి వెనకున్న వారిని వెతికి వెతికి వేటాడుతాం అని అన్నారు. ఆ తర్వాత పాక్పై కొన్ని చర్యలు తీసుకున్నారు. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. యుద్ధం జరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ప్రధాని మోదీ త్రివిధ దళాల అధిపతులతో సమావేశాలు కూడా నిర్వహించారు. ఈ క్రమంలోనే సోమవారం కేంద్ర హెూం శాఖ కీలక అన్ని రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. వైమానిక దాడులపై అవగాహన కోసం ఈ నెల 7న అంటే బుధవారం రోజు మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించింది. అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలి, పౌరులు భద్రతా చర్యలు ఎలా పాటించాలనే విషయాలపై అవగాహన కోసం ఈ మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించింది.

## 26 రాష్ట్రాలకు భారీ వర్షాలు, వడగళ్ల ముప్పు

### ఐఎండి హెచ్చరికలు జారీ

### ే 8 వరకు భారీ గాలులు, వర్షాలు కురుస్తాయని వెల్లడి



న్యూఢిల్లీ : దేశంలోని 26 రాష్ట్రాల్లో భారీ వర్షాలు, పిడుగులు, వడగళ్లు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (%×వీణ%) వెల్లడించింది. దీంతో పాటు మే 8 వరకు ఈ భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. ఇప్పటికే పశ్చిమ రాజస్థాన్లోని కొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్, తూర్పు రాజస్థాన్కు యెల్లో అలర్ట్ జారీ చేసింది. .

మే 6న రాజస్థాన్, గుజరాత్, ఛత్తీస్గఢ్, కర్ణాటక, కేరళలో భారీ వర్షం, గాలులు కురుస్తాయని %×వీణ% తెలిపింది.మే 7న గుజరాత్, మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని %×వీణ% అంచనా వేసింది. ఈశాన్య రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది.

మే 8న మహారాష్ట్ర, గుజరాత్తో పాటు ఈశాన్య రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని చెప్పింది. జమ్ము కశ్మీర్, లద్ధాఖ్, దక్షిణ తీర ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇంకా దక్షిణాది రాష్ట్రాల్లో ఆశించిన మేర ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం లేదని చెప్పింది.

మరోవైపు ఒడిశాలోని మయూర్భంజ్, కియోంజర్, బాలేశ్వర్ జిల్లాల్లో భారీ వర్షాలు, వడగళ్లు పడే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు గాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది. బంగాల్, బిహార్ నుంచి అసోం, ఈశాన్య రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వివరించింది. దీంతో పాటు దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, తెలంగాణ, కోస్తాంధ్రకు కూడా వర్ష ప్రభావం ఉందని తెలిపింది.

హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్లోని కొండ ప్రాంతాలైన లాహౌల్, కిన్నార్లో హిమపా తం సంభవించే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ క్రమంలోనే అలాంటి ప్రాంతాలను సందర్శించకూడదని పర్యటకులు సూచించింది. స్కూళ్లను సైతం మూసి ఉంచాలని ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే ఉత్తరాఖండ్లోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడడంతో పాటు వరదలు వచ్చాయి. ఫలితంగా చార్ధామ్ యాత్రికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఝార ండ్లో గడిచిన 24 గంటల్లో సుమారు గంటకు 70 నుంచి 100 కిమీ వేగంతో గాలులు వీచాయని తెలిపింది. జమ్ము కశ్మీర్, లద్దాఖ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్లో 70కిమీ వేగంతో గాలుల వచ్చాయని చెప్పింది.

మరోవైపు పిడుగులు పడే అవకాశం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించింది. గాలులు, వడగళ్ల నుంచి తప్పించుకోవడానికి ఇంట్లోనే ఉండాలని తెలిపింది. ముఖ్యంగా కొండలు, వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనను విరమించుకోవాలని చెప్పింది. రైతులు సైతం పంట రక్షణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని సలహా ఇచ్చింది. ఎన్డీఆర్ఎఫ్తో పాటు విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది.

# తొలగించిన 26 కులాలను తిరిగి బీసీలు చేర్చండి

## బీసీ కమిషన్ చైర్మన్ కు విజ్ఞప్తి చేసిన 26 కులాల ప్రతినిధులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దాల తరబడి నివాసముంటున్న 26 కులాలను గత ప్రభుత్వం అన్యాయంగా బీసీ జాబితా నుండి ఓసి కులాలలో చేర్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి తమను బీసీ కులాల్లో చేర్చాలని 26 కులాల జేఏసీ నేతలు తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 26 కులాల జేఏసీ చైర్మన్ గొల్లు బాబురావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తాము దశాబ్దాల నుంచి అప్పటి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాలతో పాటు తెలంగాణ ప్రాంత జిల్లాల్లో స్థిరపడపోయామని అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత కొప్పుల వెలమ, పోలినాటి వెలమ, శెట్టిబలిజ, గవర, కలింగ తదితర కులాలతోపాటు మొత్తం 26 కులాలను అగ్ర వర్గాలలో పొందుపరిచారని తద్వారా గత 11 సంవత్సరాలుగా తమ 26 కులాల వారికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల సందర్భంగా అప్పటి పిసిసి అధ్యక్షుడు, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను భాగంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఓసి కులాల్లో కలిపిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ కులాలు చేరుస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాది గడిచినప్పటికీ తమ 26 కులాలను ఇంతవరకు ఓసీ జాబితా నుండి బీసీ జాబితాలో చేర్చలేదని వెంటనే బీసీ జాబితాలో చేర్చాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని 26 కులాల జేఏసీ నేతలకు బీసీ కమిషన్ చైర్మన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వి అప్పారావు, వర్రీ ప్రభాకర్ రావు, సుహేన రవికుమార్, దతి కృష్ణమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో బిసి ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం

## బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేసి బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా బీసీ మేధావుల వేదిక ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్, ఎంజిఎం ఆసుపత్రికి ఎదురుగా బీసీల రాజకీయ నాయకత్వ శిక్షణా కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ శిక్షణా శిబిరానికి అధ్యక్షత వహించిన బీసీ మేధావుల వేదిక వరంగల్ జిల్లా అధ్యక్షుడు డా. కె. వీరస్వామి ప్రారంభోత్సవ ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ మేధావుల వేదిక స్థాపక అధ్యక్షుడు, మాజీ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు మాట్లాడుతూ తెలంగాణలో జనాభా ప్రకారం బీసీ ప్రజలు 60 శాతం ఉన్నప్పటికీ, ఇప్పటికీ అన్ని రంగాల్లో బీసీలు నోచుకోలేని పరిస్థితిలో ఉన్నారు. మన ప్రజలు అధికారంలోకి వచ్చేవరకు మన సమస్యలు పరిష్కారం కావు. ప్రతి బీసీ మేధావి గ్రామ స్థాయిలో ప్రజలను చైతన్యవంతంగా మారుస్తూ రాజకీయ శక్తిగా మారే దిశగా ఉద్యమించాలి. బీసీలంతా ఐక్యంగా ఏర్పడి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి 42 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి, దాన్ని 9వ షెడ్యూల్లో చేర్చేలా చేసే ప్రయత్నం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో బీసీ మేధావుల వేదిక కోఆర్డినేటర్లు మండల పరశురాములు, ధర్మపురి రాజగోవిందు, జంగిలి శ్రీనివాస్, పెండెం సంపత్ కుమార్, డీ. జోనథన్ కృష్ణా, డా. సూర్యకిరణ్, డా. రాములు, చామకూర రాజు, అశోక్, ప్రొఫెసర్ దిగంబర్ రావు, ప్రొఫెసర్ పురుషోత్తం, ప్రొఫెసర్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ మేధావుల వేదిక ద్వారా వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వలుస సుధీర్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పులి సత్యనారాయణ, అలాగే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గైనకాలజీ విభాగ అధ్యక్షురాలు డా. లక్ష్మి, డా. కూరపాటి రాధిక గార్లను సన్మానించారు. ఈ కార్యక్రమం బీసీ మేధావుల ఐక్యత, చైతన్యం రాజకీయ శక్తిగా మారే దిశగా ఒక మైలురాయిగా నిలిచింది.

# డిఎస్సీ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

## పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై మంత్రి నారా లోకేష్ సమీక్ష



అమరావతి: జూన్ 6వతేదీ నుంచి మెగా డిఎస్సీ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖల ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో వివిధ అంశాలపై సుమారు 3గంటలకుపైగా సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... డిఎస్సీ పరీక్షల నిర్వహించే కేంద్రాలతోపాటు టిసిఎస్ ఆయాన్ సెంటర్లలో కంప్యూటర్లతోపాటు ఇతర సదుపాయాలు కల్పించాలని, డిఎస్సీ కాల్ సెంటర్లలో ఎటువంటి కాల్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అన్నారు. టెట్ పరీక్షల్లో అర్హతలే డిఎస్సీలో కూడా ఉంటాయన్నారు. అభ్యర్థుల విజ్ఞప్తిమేరకు సర్టిఫికెట్ల అప్ లోడింగ్ కు ఆప్షన్ సౌకర్యం కల్పించామని చెప్పారు. వెరిఫికేషన్ నాటికి సర్టిఫికెట్లు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. ఇటీవల విడుదల చేసిన పదోతరగతి పరీక్షా ఫలితాలపై మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇకపై అకడమిక్స్ పై దృష్టిసారించి వచ్చేఏడాది మెరుగైన ఫలితాల సాధనకు కృషిచేయాలని అన్నారు. ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని వన్ క్లాస్ వన్ టీచర్ ప్రాతిపదికన జిఓ 117కి ప్రత్యామ్నాయం రూపొందించామని తెలిపారు. పదోతరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించిన ఉత్తమ విద్యార్థులను షైనింగ్ స్టార్స్ పేరిట సన్మానానికి చర్యలు తీసుకోవాలన్నారు. టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ కు లోబడి పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని ఆదేశించారు. విద్యాశాఖలోని అన్నిరకాల సిబ్బంది బదిలీలను విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తిచేయాలని అన్నారు. బడిఈడుకు వచ్చిన ఒక్క పిల్లవాడు కూడా బడిబయట ఉండకూడదని, పాఠశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులను చైతన్యపర్చాలని అన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి టెక్స్ట్ బుక్స్, విద్యార్థి మిత్ర కిట్స్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఉన్నత విద్యపై మంత్రి లోకేష్ సమీక్షిస్తూ...గత ప్రభుత్వం అటకెక్కించిన అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని తిరిగి ప్రారంభించడానికి అవసరమైన విధివిధానాలు రూపొందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు, లెక్చరర్ల కొరత, పనితీరు మెరుగుదలకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. డిగ్రీ కాలేజిల్లో త్రీమేజర్, సింగిల్ మేజర్ సబ్జెక్టుల్లో మెరుగైన విధానం అమలుకు స్టేక్ హోల్డర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను బలోపేతానికి చర్యలు చేపట్టాలన్నారు. క్యూఎస్ 100లో 2 ఏపి విశ్వవిద్యాలయాలు ఉండేలా ప్రమాణాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థులు ఎటువంటి టెన్షన్ లేకుండా విద్యనభ్యసించేందుకు వీలుగా ఫీజు రీఎంబర్స్ మెంట్ సొమ్మును ప్రతి క్వార్టర్ కు విడుదల చేస్తామని చెప్పారు.

ఉన్నత విద్యనభ్యసించే బాలికల కోసం కలలకు రెక్కలు పథకాన్ని ఈ ఏడాది నుంచే ప్రారంభించేందుకు విధివిధానాలు రూపొందించాలని మంత్రి లోకేష్ అధికారులను కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 205 ప్రభుత్వ గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి నిరుద్యోగయువత, ప్రజలకు ఉపయోగకరంగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ల బదిలీలకు మంత్రి లోకేష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, కాలేజ్ ఎడ్యుకేషన్ డైరక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరక్టర్ కృతికా శుక్లా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిసి మేల్కొలుపు - రథయాత్ర ప్రారంభం

## “మేమెంతో మాకంత వాటా” - సాధించేవరకు పోరాటం కొనసాగిస్తాం
## బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకు అంత వాటా నినాదంతో బీసీ మేల్కొల్పు యాత్ర కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, వాంకిడిలో ప్రారంభం అయింది, స్థానిక అంబేద్కర్ భవన్లో ప్రజా సంఘాలు, కుల సంఘాలు సమావేశమై అనంతరం బీసీ మేల్కొల్పు యాత్ర జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని, జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, గతంలో బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాద్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు చేయబోయే బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా డిపాక్ ముండే ను కన్వీనర్ గా పది మంది సభ్యులతో కమిటీని నియమించడం జరిగింది. అదేవిధంగా మాలి సంఘం ఉపాధ్యక్షులు గుర్నులే నారాయణ, బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు అశోక్,అరె సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాం, మాజీ సింగల్ విండో చైర్మెన్ జాబురే పెంటు, ఎస్ ఎస్ డి జిల్లా బాధ్యులు సందేర్వాలి సంఘం జిల్లా అధ్యక్షులు మెంగాజీ,నాయకులు జైరాం,విజయ్, గాండ్ల సంఘం నాయకులు బండే తుకారాం,పద్మశాలి సంఘం అధ్యక్షులు ఒడ్డేపల్లి సతీష్, ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్జ్, బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసభట్టు మధుసూదన్ రాజు, రాష్ట్ర నాయకులు జినుకల లక్ష్మణరావు, గజవెల్లి మనోహర్, చిలుకమారి శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా, అధ్యక్షులు చిదురాల సతీష్,ఇప్పకాయల సాగర్, మిట్ట లక్ష్మన్, క్యాతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి వ్యతిరేకం కాదు

## ఉద్యోగుల పట్ల సీఎం వాఖ్యలు ఆక్షేపనీయం : టీపీటీఎఫ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి సోమవారం మీడియాలో తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కించపరిచేలా, తెలంగాణ ప్రజలను ఢిల్లీలో దొంగలుగా చూస్తున్నారని, ఉద్యోగులు ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే విధంగా వాఖ్యలు చేయడాన్ని టీపీటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నది. ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధికి, సంక్షేమానికి వ్యతిరేకం కాదు. ప్రజలు పాలకులకు అధికారాన్ని అప్పగించింది ప్రజలందరీ బాగోగుల కోసమే. ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమేననే విషయాన్ని ముఖ్యమంత్రి గారు గుర్తుంచుకోవాలి. ఉద్యోగులు జి.పి.ఎఫ్, టిఎస్జిఎల్ఐ లలో తాము దాచిపెట్టుకున్న సొమ్మును ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా సంవత్సరాలుగా పెండిరగ్లో ఉంచడం మరియు 30 ఏళ్ళకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా ప్రభుత్వానికి సేవలు అందించి రిటైర్డ్ అయిన పెన్షనరీ ప్రయోజనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం ఉద్యోగులు బోనస్ ఇవ్వాలని ఉద్యమాలు చేస్తున్నారని ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ముఖ్యమంత్రి అసత్యాలను మాట్లాడడం శోచనీయం అని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రేస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలనే డిమాండ్లుగా చేసుకొని నేడు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమిస్తున్నవి. ప్రభుత్వం గత పదిహేను నెలలుగా అనేక మార్లు ఉద్యోగ జె.ఎ.సి.తో చర్చలు జరిపి పరిష్కరిస్తామని చెప్పి నేడు ఉద్యోగులకు మొండి చెయి చూపెడుతూ వంచిస్తున్నది. ఉద్యోగ జె.ఎ.సి. ప్రభుత్వం ముందు పెట్టిన 57 డిమాండ్లలో సుమారు 40 డిమాండ్లు ఆర్థికేతరమైనవే. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేసిన మంత్రుల ఉప కమిటీ అనేది పేరుకే మిగిలిపోయింది. రాష్ట్రం ఆర్థికంగా దివాళ తీయడానికి ప్రభుత్వ పాలకులే బాధ్యత వహించాలి. పాలకులు అడ్వర్టైస్మెంట్ల పేర్ల మీద, హెలికాప్టర్ల ప్రయాణాల మీద పెడుతున్న అడ్డగోలు ఖర్చులను తగ్గించి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచకుండా సామాన్య, మధ్యతరగతి ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. ఉద్యోగులను బెధిరించి, ప్రజలకు ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టి బాధ్యతల నుండి తప్పించుకొనే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి గారు ఉద్యోగులపై అసంబద్ధ వాఖ్యలు చేశారు. ఉద్యోగులుగా న్యాయపరంగా రావాల్సిన హక్కుల కోసం నిరంతరం పోరాడుతాము. ప్రజల సంక్షేమానికి, హక్కులకై నిలబడతామని టీపీటీఎఫ్ నేతలు తెలిపారు.

# ౨౦ లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

## ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభించిన మంత్రి టి.జి భరత్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి
రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని గుట్టపాడు గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్కును ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డితో కలిసి రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించినట్లు చెప్పారు. దీని ద్వారా ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమలు వస్తాయని.. తద్వారా స్థానికులకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. స్థానికులకు ఉద్యోగాలు లభించేందుకు వీలుగా స్కిల్ డెవలప్ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పరిశ్రమల్లో పనిచేసేందుకు కావాల్సిన నైపుణ్యాలు యువతకు అందిస్తామన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేయాలన్న గొప్ప ఆలోచన సీఎం చంద్రబాబుకు వచ్చిందన్నారు. అప్పటి చంద్రబాబు విజన్తో ఇప్పుడు హైదరాబాద్ ఎంతో ఎదిగిపోయిందన్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలు భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతాయన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఇలాగే కొనసాగితేనే ఇది సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ తమపై నమ్మకం పెట్టుకోవాలని ఆయన చెప్పారు. ఓర్వకల్లు పారిశ్రామి కవాడలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. దూపాడు నుండి బేతంచర్ల వరకు ఓర్వకల్లు నోడ్ మీదుగా రైల్వే సైడింగ్ కోసం ఇటీవల కేంద్ర రైల్వే మంత్రిని కలిసి వివరించానని మంత్రి టి.జి భరత్ తెలిపారు. అంతేకాకుండా పరిశ్రమలకు నీరు అందించడంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇప్పటికే 14 వేల కోట్లతో సెమీ కండక్టర్ పరిశ్రమ ఓర్వకల్లులో పెట్టేందుకు ఒప్పందం కుదిరిందన్నారు. దీంతో పాటు ఓర్వకల్లు మొబిలిటీ వ్యాలీ ప్రాజెక్టు కూడా వచ్చిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కృషితోనే ఇదంతా సాధ్యమవుతుందన్నారు.ఓర్వకల్లులో జైరాజ్ ఇస్పాత్ స్టీల్ పరిశ్రమ గతంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడే ప్రారంభమైందన్నారు. టిడిపి ప్రభుత్వం కొనసాగి ఉంటే ఈ సమయానికి పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభమవ్వడంతో పాటు పరిశ్రమ విస్తరణ కూడా జరిగి ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటర్ పైప్ లైన్ వర్క్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. త్వరలో ఇది పూర్తవుతుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 9 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని.. వీటి ద్వారా ఐదున్నర లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిటిడి బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్, గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను కాపాడుకుంటాం

## లిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 05):అన్నం పెట్టే అన్నదాతలను కాపాడుకోవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా దారూర్ మండల రైతు వేదికలో “ రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు” కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ... అత్యధికంగా పంటలు పండించే రాష్ట్రం తెలంగాణ అన్నారు. రైతులు ఆర్థికంగా మరింత ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మంత్రి అన్నారు. రైతులు శాస్త్రీయ పరిజ్ఞానంతో పంటలు పండించాలని, యూరియా, పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని ఆయన తెలిపారు. రైతులు ఉద్యానవన పంటలను వేసే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలు వేసినట్లయితే రైతులు ఆదాయ పరంగా ఎదుగుతారని ఆయన అన్నారు. పొలాల్లో ఒకే పంట కాకుండా అంతర్ పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహించి వాటికనుగుణంగా పంటలు సాగు చేయాలని మంత్రి తెలిపారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమలు స్థాపించుకునేలా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు పంట బీమా ను వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటికీ రైతు బీమా, రైతు భరోసా కింద 33 వేల కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులే నిజమైన శాస్త్రవేత్తలని మంత్రి అన్నారు. శాస్త్రవేత్తలు తయారుచేసిన విత్తనాలను రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులే స్వయంగా విత్తనాలు తయారు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

లిశాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...లి భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమన్నారు. రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో వ్యవసాయం చేసే విధంగా శాస్త్రవేత్తలు, అధికారులు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. రైతులకు నాణ్యమైన వంగడాలను అందించినట్లయితే నష్టాల బారిన పడకుండా ఉంటారని ఆయన తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎక్కువగా వర్షాధార పంటలపైనే ఆధారపడి ఉంటారని, రైతు రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచన చేస్తూ పంట మార్పిడి వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. గతంలో ధరణి వల్ల రైతులు ఎంతగానో ఇబ్బంది పడ్డారని, రైతుల కష్టాలను తీర్చే దిశగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు.

లిరైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ...లి ధరణి వల్ల లక్షల మంది భూమి హక్కును కోల్పోయారని, ఎన్నికల సమయంలో ధరణి స్థానంలో సమగ్ర రెవెన్యూ చట్టం తీసుకువస్తామన్న మాట నిలబెట్టుకొని భూభారతి చట్టం ద్వారా భూమి హక్కులు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. నకిలీ విత్తనాలను విక్రయించే వారికి కట్టడం అనే శిక్షలు వెయ్యాలని రైతులకు నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. కూరగాయలు, ఆకుకూరలు పండిస్తూ సాంప్రదాయ పంటలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. రైతులు సేంద్రీయ ఎరువుల ద్వారా పంటలు పండించే విధంగా అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వ్యవసాయ శాఖ కమిషనర్ గోపి, జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ జానయ్య, అడిషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, రైతు సంక్షేమ కమిటీ సభ్యులు సునీల్, జనార్దన్ రెడ్డి, సైంటిస్టు, రైతులు పాల్గొన్నారు

# దేశ ఆర్థికాభివృద్ధికి రైతే వెన్నెముక

## కన్హాశాంతివనాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి

నందిగామ, మేజర్న్యూస్ (మే 05): దేశ ఆర్థికాభివృద్ధికి రైతే వెన్నెముక అని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతుల పట్ల గ్రామీణ రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరముందని కేంద్ర రోడ్లు, రవాణా, రహదారుల శాఖమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతి వనాన్ని సోమవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్రెడ్డి, రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్బాబు, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఎంపిలు డి.కె అరుణ, కొండా విశ్వేశ్వర్రెడ్డి, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, అనిరుద్ రెడ్డి, యేన్నం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య తదితరులతో కలిసి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సందర్శించారు. ఈసందర్భంగా బయోచార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సను ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా బయోచార్ కోర్ సేంద్రియ విధానం గురించి రైతులకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బయోచార్ కాల్ విధానం ద్వార గ్రావిరీణ ప్రాంతంలో చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం చేకూరుతుందని,





దీనితోపాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించినవారమవుతామని ఆయన పేర్కొన్నారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలతో కలిసి హర్ట ఫుల్ నెస్ కన్హ శాంతి వనంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్ట ఫుల్ నెస్ గ్లోబల్ గైడ్ కమలేష్ డీ పాటిల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుక మధుసూదన్రెడ్డి, స్థానిక బిజెపి, కాంగ్రెస్ నాయకులు నెల్లి శ్రీవర్ధన్రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, ఏఎంసి డైరెక్టర్ సి. నర్సింహులు, మంకాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

suryachitramagazine@gmail.com



## సముద్రంపై జీవనపోరాటం 'మండాడి'



ప్రముఖ నిర్మాణ సంస్థ ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ అధినేత ఎల్రెడ్ కుమార్ తన 16వ ప్రాజెక్ట్ గా "మండాడి" అనే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాను ప్రకటించింది. "సెల్ఫీ" సినిమాతో తన ప్రతిభను నిరూపించుకున్న దర్శకుడు మతిమారన్ పుగళేంది ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రధాన పాత్రలో నటుడు సూరి కనిపించనున్న ఈ చిత్రం తెలుగులో మంచి గుర్తింపు పొందిన సుహాస్ తన తమిళ అరంగేట్రం చేస్తున్నారు. కథానాయికగా మహిమా నంబియార్ నటిస్తున్నారు. అన్ని భాషల్లోను ఆకట్టుకునేలా చిత్రాన్ని మలుస్తున్నారు. ఇటీవల టైటిల్ మరియు సూరి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన నిర్మాతలు, తాజాగా సుహాస్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. లుంగీ ధరించి, నెరిసిన జుట్టుతో, జెర్సీ వేసుకుని "సునామీ రైడర్స్" బృందంతో సముద్రతీరంలో నిలిచిన సుహాస్ రూపం అభిమానులను ఆకట్టుకుంటోంది. మరో పోస్టర్‌లో సూరి, సుహాస్ ఇద్దరూ స్వయంగా పడవలు నడుపుతూ ఒకరికి ఒకరు వ్యతిరేకంగా కనిపించడం సినిమాలో వారి మధ్య జరిగే గట్టి పోరును సూచిస్తోంది. సుహాస్ ఈ చిత్రంలో బలమైన ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు.

## మరోసారి సంక్రాంతి టార్గెట్



టాలీవుడ్ సెన్సిబుల్ హీరో ఎవరంటే అందరూ ముందుగా చెప్పే పేరు సీనియర్ హీరో వెంకటేష్‌దే. వెంకటేష్ రియల్ లైఫ్ లో చాలా సింపుల్ గా ఉంటారు. ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా అసలు హీరోలానే ప్రవర్తించకుండా ఎంతో కూల్ గా ఉండే వెంకీకి అందరూ ఫ్యాన్సే. ఆయనకు యాంటీ ఫ్యాన్స్ అసలు ఉండరు. ఈ ఏడాది సంక్రాంతికి వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సూపర్ హిట్ అందుకుని మళ్లీ ఫామ్ లోకి వచ్చిన సంగతి తెలిసిందే. అంతేకాదు, ఆ సినిమాతో ఏకంగా రీజనల్ ఇండస్ట్రీ హిట్ ను కూడా వెంకీ తన అకౌంట్ లో వేసుకున్నాడు. దీంతో వెంకటేష్ తన తర్వాతి సినిమాను ఎవరితో చేయనున్నాడని అందరిలో ఆసక్తి పెరిగింది. ఈ నేపథ్యంలో విక్టరీ వెంకటేష్ తన తర్వాతి సినిమాను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో చేయనున్నాడని తెలుస్తోంది. ఆల్రెడీ దానికి సంబంధించిన వర్క్స్ జరుగుతున్నాయని అంటున్నారు. ఇదిలా ఉంటే త్రివిక్రమ్- వెంకీ కాంబినేషన్ లో రానున్న సినిమా గురించి ప్రస్తుతం ఓ ఇంట్రెస్టింగ్ విషయం తెలుస్తోంది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సంక్రాంతికి వచ్చి కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్ అందుకున్న వెంకీ, తర్వాతి సినిమాను కూడా సంక్రాంతికే రిలీజ్ చేయాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. మంచి సీజన్ ను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోకూడదని, ఎలాగైనా తర్వాతి సినిమాను కూడా సంక్రాంతికే రిలీజ్ చేయాలని వెంకీ డిసైడయ్యాడట. ఆల్రెడీ వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్ లో నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి లాంటి క్లాసిక్ సినిమాలొచ్చాయి. ఆ సినిమాలకు సపరేట్ ఫ్యాన్స్ బేస్ కూడా ఉంది. అయితే ఆ సినిమాలకు త్రివిక్రమ్ వర్క్ చేసింది డైరెక్టర్ గా కాదు. రైటర్ గా. త్రివిక్రమ్ డైరెక్టర్ అయినప్పటి నుంచి వెంకటేష్ తో వర్క్ చేసింది లేదు. ఇన్నేళ్లకు వీరి కలయికలో సినిమా రానుండటంతో ఇప్పటికే ఈ మూవీపై మంచి అంచనాలున్నాయి.

## కొత్తవారితో..కొత్త కథలతో అలరించాలి- నటి సమంత

ప్రముఖ నటి సమంత నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. సమంత నేతృత్వంలోని వస్తున్న తొలి చిత్రం 'శుభం'. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద సమంత నిర్మిస్తున్న ఈ చిత్రాన్నికి ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో విశాఖపట్నంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..

సమంత మాట్లాడుతూ .. 'వైజాగ్‌కు వస్తే ప్రతీ సారి సినిమా బ్లాక్ బస్టర్ వస్తోంది. వైజాగ్‌లో అభిమానుల్ని చూసి నాకు నిజమైన ప్రేమ ఏంటో అర్థమైంది. మా డైరెక్టర్ ప్రవీణ్ ఎనర్జీ చూసి నేను అంతా మర్చిపోయాను. నిర్మాతగా నేను ఓ కొత్త ఆలోచనతో ఈ 'శుభం' సినిమాను స్టార్ట్ చేశాను. కొత్త వారితో కొత్త కథల్ని చేసి అందరినీ అలరించాలనే ఉద్దేశంతో ట్రా లా లా ప్రొడక్షన్ బ్యానర్‌ను స్టార్ట్ చేశాను. అదే



నా లక్ష్యం. మే 9న ఫ్యామిలీతో కలిసి మా మూవీని చూడండి. ఈ సినిమాను చూసి థియేటర్ నుంచి ఓ మంచి నవ్వుతో బయటకు వస్తారు' అని అన్నారు. ప్రవీణ్ కంద్రేగుల మాట్లాడుతూ .. "శుభం' సినిమా అద్భుతంగా ఉంటుంది. ఇంత వరకు తెలుగులో ఇలాంటి కంటెంట్ రాలేదు. ఇలాంటి కొత్త కంటెంట్ రావడం చాలా అరుదు. ఇలాంటి హారర్, కామెడీ జానర్‌లో చిత్రాలు రాలేదు. ఇలాంటి సినిమాలకు ఇప్పుడు బ్రాండ్ అయ్యారు. సమంత లాంటి వారు లేకపోతే మా 'శుభం' ఇక్కడి వరకు వచ్చి ఉండేది కాదు. నన్ను నమ్మి రాజ్ అండ్ డీకే 'సినిమా బండి' అవకాశం ఇచ్చారు. నేను వారికి ఎప్పుడూ రుణ పడి ఉంటాను. రైటర్స్ వల్లే సినిమా నిలబడుతుంది. ఈ చిత్రానికి వసంత్ అద్భుతమైన కంటెంట్ ఇచ్చారు. హర్షిత్ ఎంతో సహజంగా నటించాడు. శ్రీనివాస్ ఓ దర్శకుడిగా కాకుండా నటుడిగా మాతో కలిసి పోయారు. షాలినీలో మంచి రైటర్ ఉన్నారు. చరణ్ అద్భుతంగా నటించాడు. ఈ చిత్రాన్ని మార్నింగ్ షో చూసే వారు చాలా లక్కీ. శనివారంకి టాక్ మొత్తం బయటకు వస్తుంది. సినిమా గురించి ప్రతీ ఒక్కరూ మాట్లాడుకుంటారు. ఈ మూవీ బ్లాక్ బస్టర్ అవుతుంది' అని అన్నారు.

## "తెరచాప" టీజర్ లాంచ్

అనన్య క్రియేషన్స్ బ్యానర్ పై కైలాష్ దుర్గం నిర్మాతగా జోయల్ జార్జ్ రచనా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం తెరచాప. నవీన్ రాజ్ శంకరపు, పూజ సుహాసిని, శ్రీలు ముఖ్యపాత్రలో నటిస్తూ రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, జగదీష్ ప్రతాప్ బండారి, రాఖి, నాగ మహేష్, ఫిష్ వెంకట్, అశోక్, నాగి, అప్పారావు, రైసింగ్ రాజు, రాజేష్ భూపతి తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్ర పోషించారు. అజీమ్, వెంకట్ సినిమాటోగ్రాఫర్లుగా పనిచేసిన ఈ చిత్రానికి ప్రజల క్రిష్, ఎం ఎల్ రాజా సంగీతాన్ని అందించారు.



కాగా హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్‌లో హీరో కార్తీక్ రత్నం, హరికథ దర్శకుడు మ్యాగీ చేతుల మీదగా ఈ చిత్ర టీజర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్బంగా హరికథ దర్శకుడు మ్యాగి మాట్లాడుతూ... " పృథ్వికి నమస్కారం. ఈ సినిమా టీం గురించి నాకు పెద్దగా తెలీదు, కానీ వీళ్ళు పెట్టిన ఎఫోర్ట్స్ నేను టీజర్ లో చూశాను. సినిమాలో మంచి కంటెంట్ ఉంది. కచ్చితంగా ఈ సినిమా హిట్ అవుతుందని నాకు నమ్మకం ఉంది." అని అన్నారు. నటుడు 30 ఇయర్స్ పృధ్వి మాట్లాడుతూ... "తెరచాప ఒక అద్భుతమైన సినిమా. నవీన్ ని చూస్తుంటే తమిళ హీరో విక్రమ్ గుర్తొస్తున్నాడు. ఆయన సినిమా కోసం ఎంత కష్టపడతాడో నవీన్ కూడా అంతే కష్టపడుతున్నాడు. కచ్చితంగా ఇతను మన టాలీవుడ్ కి విక్రమ్ లాంటి హీరో అవుతాడు. ఈ సినిమా కోసం నవీన్ చాలా కష్టపడ్డాడు. అతన్ని చాలా అభినందించాలి. రాత్రి పగలు కష్టపడ్డాడు. తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చెయ్యలేదు.అతను ఈ సినిమా కోసం చాలా కష్టపడి ఆసుపత్రిపాలు కూడా అయ్యాడంటే అర్థం చేసుకోండి. నిజంగా అతన్ని కష్టాన్ని అభినందించాలి. తన ఎఫర్ట్స్ మామూలు ఎఫర్ట్స్ కాదు.అతని కష్టానికి తగ్గ ప్రతిఫలం కచ్చితంగా దక్కాలని మనసారా కోరుకుంటున్నా" అని అన్నారు.

## శ్రీవల్లి రిప్లైకి అర్థం అదేనా?



వెండితెరపై కొన్ని జంటలకున్న క్రేజ్ మరే జంటకూ ఉండదు. కారణం వారిద్దరి మధ్య కనిపించే కెమిస్ట్రీనే. ఆ కెమిస్ట్రీ కారణంగానే ప్రేక్షకులు హిట్ పెయిర్ మళ్లీ మళ్లీ కలిసి నటిస్తే చూడాలని ముచ్చటపడుతుంటారు. ఇప్పుడు అలాంటి ఓ క్రేజీ జోడీ కలిసి నటించే చూడాలని అభిమానులు, సినీలవర్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ జోడీ మరెవరో కాదు రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న. వీరిద్దరు కలిసి 'గీత గోవిందం'లో తొలిసారి నటించారు. వీరి కెమిస్ట్రీ వర్కవుట్ కావడంతో సినిమా వంద కోట్ల క్లబ్‌లో చేరి రికార్డు సృష్టించింది. ఇక ఆ తరువాత కలిసి చేసిన మూవీ 'డియర్ కామ్రేడ్'. ఇది కేవలం రష్మిక కోసమే విజయ్ చేసినట్టుగా ఉంటుంది. 'గీత గోవిందం' అంత కాకపోయినా ఆడియన్స్‌ని మాత్రం విశేషంగా ఆకట్టుకుని ఈ జంటకు హిట్ పెయిర్ అనే ముద్ర వేసింది. 2019లో ఈ మూవీ విడుదలైంది. ఆ తరువాత నుంచి వీరిద్దరు కలిసి మరో సినిమాలో నటించలేదు. మళ్లీ ఇన్నేళ్లకు వీరిద్దరు కలిసి నటించబోతున్నారనే వార్తలు తాజాగా వినిపిస్తున్నాయి. తాజాగా మైత్రీ మూవీమేకర్స్ వారు పెట్టిన ఓ పోస్ట్‌కు రష్మిక రిప్లై ఇవ్వడంతో ఆ వార్తలు నిజమేనని క్లారిటీ వచ్చేసింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో రూపొందుతున్న 'కింగ్‌డమ్'లో నటిస్తున్న విషయం తెలిసిందే. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమాని ఈ నెల 30న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. దీని తరువాత రాహుల్ సంక్రీత్యన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న పీరియాడిక్ డ్రామాలో నటించనున్నాడు. దీన్ని మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మించబోతున్నారు. ఈ భారీ మూవీ వచ్చే నెల హైదరాబాద్‌లో ప్రారంభం కాబోతోంది. ఇందులో విజయ్‌కి జోడీగా రష్మిక నటించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై నిర్మాణ సంస్థ తాజాగా 'వేచి చూద్దాం' అని అర్థం వచ్చేలా ఓ పోస్ట్ పెట్టింది. దానికి రష్మికను ట్యాగ్ చేసింది. దీనికి రష్మిక రిప్లైగా 'ఓకే' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేసింది.

## తుఫానుకు కౌంట్‌డౌన్ ఇప్పుడు ప్రారంభమవుతుంది



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న చిత్రాల్లో 'హరి హర వీరమల్లు' కూడా ఒకటి. భారీ బడ్జెట్ తో పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని మొదట్లో క్రిష్ దర్శకత్వం వహించగా పలు కారణాలతో ఆయన చిత్రం నుంచి వైదొలిగారు. ప్రస్తుతం ఈ మూవీకి జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా.. షూటింగ్ చివరి దశకు చేరుకుంది. రెండు భాగాలుగా ఈ భారీ బడ్జెట్? చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తొలి భాగం హరి హర వీరమల్లు పార్ట్ 1 : స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమా రిలీజ్ కావాల్సి ఉండగా.. పవన్ పొలిటికల్ లైఫ్ కారణంగా పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. వాయిదా విషయంలో ఇప్పటికే రికార్డు కొట్టింది ఈ మూవీ. దాదాపు 12 సార్లు ఈ మూవీ రిలీజ్ వాయిదా వేస్తూ వచ్చారు. తాజాగా ఈ సినిమా షూటింగ్‌పై చిత్ర యూనిట్ ఓ అప్‌డేట్ ఇచ్చింది. పవన్ కళ్యాణ్ ఆదివారం రోజు హరిహర వీరమల్లు షూటింగ్ లో జాయిన్ అయినట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. రెండు రోజుల షూటింగ్ లో పవన్ కళ్యాణ్ పాల్గొంటున్నారని తెలిపింది. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న, ఎక్స్‌ప్లోజివ్ ట్రైలర్, ఎలక్ట్రిఫైయింగ్ పాటల కోసం సిద్ధంగా ఉండండి అంటూ ట్వీట్ చేశారు మూవీ యూనిట్. తుఫానుకు కౌంట్‌డౌన్ ఇప్పుడు ప్రారంభమవుతుంది అని పోస్ట్ చేశారు. ఈ చిత్రంలో హీరోయిన్ గా నిధి అగర్వాల్ నటిస్తుండగా.. కీలక పాత్రలలో అనుపమ్‌ఖేర్, బాబీ డియోల్, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు, నోరా ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త నటిస్తున్నారు.

## హిలేరియస్ ఫన్ తో పాటు మంచి ఎమోషన్ ఉన్న # సింగిల్ - డైరెక్టర్ కార్తీక్ రాజు

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ చసింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. చసింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కార్తీక్ రాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

మీ సినిమాలు హారర్ యాక్షన్ టచ్ తో ఉంటాయి కదా,.. సింగిల్ లాంటి లవ్ ఫన్ మూవీ చేయడం ఎలా అనిపించింది?

నా ఫస్ట్ తమిళ్ సినిమా కామెడీ ఎంటర్టైనర్. ఎస్పీబీ ప్రొడ్యూస్ చేశారు. బేసిగ్గా నేను విఎఫ్ఎక్స్ సూపర్వైజర్ ని. పోకిరి, ఒక్కడు, వర్షం, అతడు, సైనికుడు ఇలా చాలా పెద్ద తెలుగు సినిమాలకి వర్క్ చేశాను. అప్పుడే సినిమా డైరెక్షన్ పై ఆసక్తి ఏర్పడింది. సందీప్ కిషన్ గారితో నిను వీడని నీడను సినిమా చేశాను.



ఈ కథ శ్రీ విష్ణుకి ఎప్పుడు చెప్పారు ?

కోవిడ్ సమయంలో ఈ కథని శ్రీ విష్ణుకి చెప్పాను. అప్పుడాయన బ్రోచేవారెవరు చేశారు. ఆ సినిమా నాకు చాలా ఇష్టం. ఆయన కథ చెప్పిన తర్వాత మేము చాలా మాట్లాడుకున్నాం. తర్వాత 2023లో ఈ కథని గీతా ఆర్ట్స్ లో చెప్పాను. వాళ్లకు కూడా చాలా నచ్చింది. అలా ఈ సినిమా జర్నీ స్టార్ట్ అయింది.

నేను శ్రీ విష్ణు నటించిన సినిమాలన్నీ చూశాను. విష్ణు బాడీ లాంగ్వేజ్ టైమింగ్ చాలా యూనిక్ గా ఉంటుంది. ఈ సినిమాలో కూడా ఆయన్ని ఒక సెపరేట్ బాడీ లాంగ్వేజ్ టైమింగ్ తో ఆడియన్స్ చూస్తారు. సినిమా ఫుల్ ఫన్ మూడ్ లో ఉంటుంది. అలాగే ఈ సినిమాలో వెన్నెల కిషోర్ క్యారెక్టర్ కూడా చాలా ఇంపార్టెంట్ వుంది. 90% ఆఫ్ స్టోరీలో ఆయన క్యారెక్టర్ ఉంటుంది. వాళ్ళు ఇద్దరి ఫన్ ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

కేతిక, ఇవానా గురించి?

ఇవానా, కేతిక ఇద్దరు అద్భుతమైన యాక్టర్స్. లవ్ టుడే సినిమా చూసినప్పుడు ఇవాళ పర్ఫార్మెన్స్ నాకు చాలా నచ్చింది ఇందులో కూడా తన పర్ఫార్మెన్స్ క్యూట్ గా ఉంటుంది. కేతికే కూడా తన పాత్రని అద్భుతంగా చేసింది. ఈ కథలో ఇద్దరి క్యారెక్టర్స్ ఈక్వల్ గా ఉంటాయి.

గీతా ఆర్ట్స్ గురించి ?

గీతా ఆర్ట్స్ లో వర్క్ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. సినిమాకి కావలసిన ప్రతిదీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సమకూర్చారు. చాలా ఎంజాయ్ చేస్తూ ఈ ప్రాజెక్టుని చేశాం.

రైటర్స్ భాను నందు గురించి?

నేను తమిళ్లో ఈ కథని చెప్పాను. నేను రాసుకున్నప్పుడు డైలాగ్స్ తమిళ్ స్టైల్ లో ఉన్నాయి. వాటిని తెలుగుకి తగ్గట్టుగా మార్చడడం కోసం భాను నందుతో కలసి వర్క్ చేయడం జరిగింది. డైలాగ్స్ చాలా ఫన్ ఫుల్ గా ఉంటాయి. శ్రీ విష్ణు డబ్బింగ్ లో చాలా ఫన్ యాడ్ చేశారు. స్క్రిప్టు 60% ఉంటే ఆయన 100% ఎలివేట్ చేశారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044